నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
మంగళవారం | ఏప్రిల్ 16, 2024 | www.navatelangana.com

ఎన్నికల ఖర్చుల వివరాలు నమోదు చేయాలి

ఉప జిల్లా ఎన్నికల అధికారి,అదనపు కలెక్టర్ సంధ్యారాణి

నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల ఖర్చుల వివరాలు రిజిస్టార్‌లో కచ్చితంగా నమోదు చేయాలని ఉపాధి జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఎన్నికల ఖర్చుల వివరాలు నమోదుపై సమావేశం నిర్వహించారు. అనంతరం సంధ్యారాణి మాట్లాడుతూ ఎన్నికలలో ఫ్లయింగ్ స్క్వాడ్ బందం, స్టాటిక్ సర్వైలన్స్ బందాల పాత్ర కీలకమన్నారు. జిల్లాలోని ఎఫ్ఎస్ టీ, ఎస్ఎస్ టీ, వీడియో సర్వే లెన్స్ టీమ్, వీడియో వ్యూవింగ్ టీమ్‌లతో ఎన్నికల విధి



విధానాల గురించి వివరించారు. ఎన్నికల ఖర్చుల వివరాలు, షాడో రిజిష్టర్ ఎప్పటికప్పుడు ఖర్చుల వివరాలు నమోదు రిజిష్టర్‌లో నమోదు చేయాలని వివరించారు. సార్వత్రిక ఎన్నికలలో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించడంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు, స్టాటిస్టిక్ సర్వైవల్ బందాలు నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు.సి విజిల్ యాప్‌ను ప్రతి ఒక్కరూ మొబైల్స్‌లో డౌన్లోడ్ చేసుకోవాలని బిసి సంక్షేమ శాఖ అధికారి పద్మలత టీమ్ సభ్యులకు సూచించారు. సమావేశంలో జిల్లా నోడల్ అధికారులు రామ్ రెడ్డి, సంజీవరెడ్డి, పుష్పాలత, తదితరులు పాల్గొన్నారు.



చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాష్‌రావు

నవతెలంగాణ-నెక్కొండ

విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి చదువులతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని నర్సంపేట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రకాష్ అన్నారు. మండలంలోని పెద్దకొర్పోల్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో ఆర్ బీఎస్కే(రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం) వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ముఖ్య అతిథిగా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటేనే చదువుల్లో రాణిస్తారని,పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పాలు, ఆకుకూరలు పండ్లు తీసుకోవాలని, నిద్ర కూడా సరిపడా ఉండాలన్నారు. ఫోన్లు, టీవీలు అధికంగా చూడడం వల్ల దష్టి లోపాలు వస్తాయని, ప్రాథమిక దశలోనే దష్టిలోపాలను గుర్తించి నివారించాలన్నారు. ఇందుకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. 129మంది విద్యార్థులను పరీక్షించి ఏడుగురు విద్యార్థులు దష్టిలోపంతో ఉన్నట్లు గుర్తించినట్టు చెప్పారు. వారిని వరంగల్‌లోని ప్రాంతీయ నేత్ర వైద్యశాలకు పంపించనున్నట్టు పేర్కొన్నారు. అనంతరం డిప్యూటీ డీఎంహెచ్వో గ్రామంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ సుధా, డాక్టర్ రామ్ చరణ్, డాక్టర్ స్వర్ణలత, సిబ్బంది కరుణ , జులేఖ, స్మిత, సమ్మక్క, గురుకులం స్పెషల్ ఆఫీసర్ రజిత, ఆశా కార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.



సైలెన్సర్ మార్పు చేసిన ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్

నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ద్విక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేసి అధిక శబ్దం చేస్తూ వాహనాలు నడుపుతున్న ద్విచక్ర వాహనదారులకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ట్రాఫిక్ కౌన్సిలింగ్ కేంద్రంలో ట్రాఫిక్ పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆదివారం పోలీసులు చేపట్టిన తనిఖీల్లో సైలెన్సర్ మార్పు చేసి వాహనం నడుపుతూ పోలీసులకు చిక్కిన 25మంది ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో సైలెన్సర్ మార్పు చేసి వాహనాన్ని నడపడం ద్వారా కలిగే నష్టాలతో పాటు, పోలీసులు తీసుకునే చట్టపరమైన చర్యలను ట్రాఫిక్ పోలీసులు ద్విచక్ర వాహనదారులకు వివరించారు. ఇకపై ఎవరైనా సైలెన్సర్ మార్పు చేసి ద్విచక్ర వాహనాన్ని నడిపి పోలీసులకు చిక్కితే వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు షకూర్ పాషా, శ్రీధర్, నాగబాబు, కౌన్సిలింగ్ సెంటర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.



శ్రీనివాస్ నాయక్‌కు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ తల్లి జాటోత్ దానమ్మ సంవత్సరికంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం దానమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ కుందూరు వెంకటరెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్‌రావు, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్రావు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ స్థాయి నాయకులు పార్టీ సీనియర్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ నాయకులు, మహిళ నాయకురాలు, యూత్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు,జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్‌లు పరామర్శించి శ్రీనివాస్ తల్లి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మండల కేంద్రానికి చెందిన మహ్మద్ ఖుర్షీద్ ప్రమాదవశాత్తు తుంటి ఎముక విరిగి సర్జరీ కావడం తో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న అతనిని పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోనె సంపత్, కంటెం ఏకాంతం,ఆదొండ బిక్షపతి పాల్గొన్నారు.

కేంద్రం వైఖరిని ఖండించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, వైఖరిని, మతోన్మాదానికి వ్యతిరేఖంగా ఖండించాల్సిన భాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఆర్ఎస్పీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.ప్రజాస్వామ్యాన్ని పరి రక్షించడంలో భాగంగా సోమవారం వరంగల్‌లోని ఓంకార్ భవన్‌లో వామపక్షాలు కలిసి సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

ప్రజాసేవ చేయడమే నా కల

పేదలకు విద్య, వైద్య సేవలందిస్తా..
'కడియం' క్లీన్ ఇమేజీను కాపాడకపోతే రాజకీయాలను వదిలేస్తా..
'నవతెలంగాణ'తో
కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజాసేవ చేయాలనేదే నా కల. ఆ కలను సాకారం చేసుకోవడానికే రాజకీయాల్లోకి వచ్చి నేడు పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్నా.. రాజకీయాల్లో మా నాన్న కడియం శ్రీహరికి క్లీన్ ఇమేజీ వుంది.. ఆ బ్రాండ్ ఇమేజీని కాపాడుతా.. లేదంటే రాజకీయాలను వదిలేస్తా.. పార్లమెంటు సభ్యురాలిగా ఎన్నికైతే నిరుపేదలకు నాణ్యమైన విద్యా, వైద్య సౌకర్యాలను అందిస్తా, నియోజకవర్గంలోని పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తానంటూ వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య తన మనోగతాన్ని ఆవిష్కరించారు. శనివారం 'నవతెలంగాణ'కు కావ్య ఇచ్చిన ఇంటర్వ్యూలో తన రాజకీయ ప్రస్థానం, ఫౌండేషన్ సేవలను వివరిస్తూనే ప్రధాని మోడీతో భారత రాజ్యాంగానికి పొంచివున్న ప్రమాదంపై ఆందోళన వ్యక్తం చేశారు. నాలాంటి వారు ఉన్నత విద్యనభ్యసించాలన్నా, ఉన్నత ఉద్యోగాలను సాధించాలన్నా రిజర్వేషన్లను కాపాడుకోవాలని, ఇందుకు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని, దేశంలో బీజేపీని ఓడించి లౌకికవాదాన్ని కాపాడే కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవాలంటే ఈ ఎన్నికల్లో నన్ను గెలిపించాలని కుండబద్దలు కొట్టినట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు 5న్యాయసూత్రాలను ప్రజల్లోకి తీసుకువెళ్తా.. 'హాత్ బద్‌లేగా హాలత్' (చేయి జీవితాన్ని మార్చేస్తుంది) అనే నినాదంతో ప్రచారంలోకి వెళ్తాం. కావ్య చేయాలనుకుంటున్న ప్రజాసేవ, నీతివంతమైన రాజకీయాలు ఆమె మాటల్లోనే చూద్దాం.

నవతెలంగాణ ప్రాంతీయ ప్రతినిధి : రాజకీయాల్లోకి ఎందుకు రావాలనుకున్నారు ..?

డాక్టర్ కడియం కావ్య : ప్రజా సేవ చేయాలనేది నా స్వప్నం. అందుకే డాక్టర్‌నై నిరు పేదలకు వైద్యసేవలందిస్తూ వచ్చా. మరింత సేవ చేయడానికి రాజకీ యాలను ఎంచుకున్నా. ఇందుకు కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్ని కల్లో పార్లమెంటు అభ్యర్థిగా నా అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. కాంగ్రెస్ అధినాయకత్వానికి కృతజ్ఞతలు.



న.ప్ర : 'కడియం' ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలందిస్తున్నారు కదా.. మళ్లీ రాజకీయాలు ఎందుకు ?

కావ్య : 'కడియం' ఫౌండేషన్ ద్వారా మహిళలకు, పిల్ల లకు [illegible] వైద్యసేవలందిస్తున్నాం. మహిళలకు ఆరోగ్య పరిరక్షణకు హైజినిక్ కిట్స్, పిల్లల్లో పోషకాహార లో పాలను నియంత్రించడానికి న్యూట్రిషన్ కిట్స్‌ను అందిస్తున్నాం. ఫౌండేషన్ కంటే కూడా రాజకీయాల ద్వారా ప్రజాప్రతినిధిగా ఎన్నికై పెద్ద ఎత్తున ప్రజా సేవ చేసే అవకాశ ముంటుంది. అందుకే రాజకీయాలను ఎంచుకున్నా.

న.ప్ర : మీ నాన్న కడియం శ్రీహరికి రాజకీయాల్లో క్లీన్ ఇమేజీ వుంది.. రాజకీయ వారసత్వంతోపాటు ఆ ఇమేజీని కాపాడాల్సిన బాధ్యత కూడా మీపై వుంటుంది.

కావ్య : నాన్న రాజకీయాలను చూస్తూ పెరిగాను. ఆయన ప్రజలతో మమేకమైన విధానాన్ని కళ్లారా చూశా. 40 ఏండ్ల ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం నాకు స్ఫూర్తినిచ్చింది. ఆయనకున్న ఆస్తి నీతివంతమైన రాజకీయాలే ఆ క్లీన్ బ్రాండ్ ఇమేజీని కాపాడుతూనే రాజకీయాల్లో ముందుకు సాగుతా.. లేదంటే రాజకీయాలనే వదులుకుంటా..

న.ప్ర : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో మీకు ఎలాంటి పాత్ర లేదనే విమర్శలున్నాయి.

కావ్య : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం 2010-13లో పతాకస్థాయిలో వున్నప్పుడు నేను ఉస్మానియా మెడికల్ కాలేజీలో పీజీ చేస్తున్నాను. ఆ సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జరిగిన ఆందోళనలు రాస్తారోకోలు, ధర్నాలు, రిలే నిరాహారదీక్షల్లో పాల్గొన్నా.

న.ప్ర : పార్లమెంటు సభ్యురాలిగా పోటీ చేయడానికి కారణాలేమిటీ ?

కావ్య : దేశంలో గత పదేండ్ల కాలంలో ప్రధాని మోదీ ప్రభుత్వం ఉత్తర్‌ప్రదేశ్, మణిపూర్ లాంటి రాష్ట్రాల్లో ముస్లిం, క్రిష్టియన్ మైనార్టీలపై అరాచకాలు, అకృత్యాలకు పాల్పడింది. మైనార్టీల హక్కులకు భంగం కలిగించింది. మోదీ మళ్లీ ప్రధానైతే దేశం పెద్ద ప్రమాదంలో పడబోతుంది. ఈ ప్రమాదాన్ని తప్పించాలంటే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలి. అలా జరిగితేనే ముస్లిం, క్రిష్టియన్ మైనార్టీలకు ఈ దేశంలో రక్షణ వుంటుంది. మోదీ మళ్లీ గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తానంటున్నాడు. అదే జరిగితే దేశంలో రిజర్వేషన్లుండవు. దీంతో దళిత, గిరిజన వర్గాలు ఆర్థిక స్వావలంభన సాధించడం సాధ్యం కాదు. సామాజికంగా, రాజకీయంగా, ఉపాధి రంగంలోనూ అవకాశాలను కోల్పోవాల్సి వస్తుంది. అందుకే కేంద్రంలో బిజెపిని ఓడించి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్నా.

న.ప్ర : ఎంపిగా విజయం సాధిస్తే వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ ప్రజలకు ఏం చేస్తారు ?

కావ్య : వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తా. నియోజకవర్గంలో పెండింగ్ సమస్యలు చాలా వున్నాయి. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, లెదర్ ఫ్యాక్టరీ ఏర్పాటుతోపాటు, కొత్త రైల్వే లైన్లు ఏర్పాటుకు కృషి చేస్తా. వరంగల్ నగరంలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తి చేయిస్తా. వరంగల్ నగరాన్ని మరోమారు స్మార్ట్ సిటీగా ఎంపికయ్యేలా చేస్తా. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన సేవలందించడానికి కృషి చేస్తా.

న.ప్ర : ప్రచారంలో ఏయే అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్తారు ?

కావ్య : పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో మహిళా న్యాయం, యువ న్యాయం, కిసాన్ న్యాయం, హిస్సాదార్ న్యాయం, కార్మిక న్యాయమనే ప్రధాన అంశాలను ఎజెండాగా చేసుకొని ప్రజల్లోకి వెళ్తాం. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మహిళా న్యాయం ద్వారా మహిళలకు ఉద్యోగావకాశాల్లో 50 శాతం రిజర్వేషన్లను వర్తింపచేయడమే కాకుండా, యేటా రూ.1 లక్ష ఆర్థిక సాయం అందించడం జరుగుతుంది. యువ న్యాయం ద్వారా 30 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తాం. విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించడానికి స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతోపాటు యేటా రూ.1 లక్ష ఆర్థిక సాయం అందిస్తాం. కిసాన్ న్యాయం ద్వారా రైతులకు స్వామినాథన్ సిఫారసుకనుగుణంగా కనీస మద్దతు ధరలను కల్పించడంతోపాటు రుణమాఫీని అమలు చేయనున్నాం. జిఎస్టీ రహిత వ్యవసాయ విధానం తీసుకువస్తాం. హిస్సాదార్ న్యాయంలో జనగణన ద్వారా ఆయా వర్గాలకు సముచిత అవకాశాలను కల్పిస్తాం. కార్మిక న్యాయం ద్వారా రోజువారి కూలీ రూ.400లతోపాటు రూ.25 లక్షల ఉచిత ఆరోగ్య సంరక్షణను కల్పిస్తాం.

నామినేషన్ల సమర్పణపై అవగాహన అవసరం

ఏఆర్‌ఓ, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

లోక్ సభ ఎన్నికల నిర్వహణ వేళ నామినేషన్ల సమర్పణపై అవగాహన అవసరమని ఏఆర్‌ఓ, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో 106-వరంగల్ (తూర్పు) నియోజక వర్గ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏఆర్‌ఓ, బల్దియా కమిషనర్ నామినేషన్‌ల దాఖలుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల కోసం ఈ నెల 18న నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభమై 25తో ముగుస్తుందని, నామినేషన్ సమర్పించే క్రమంలో అభ్యర్థులు తగు జాగ్ర త్తలు తీసుకోవాలని సూచించారు.

ఆయా రాజకీయ పార్టీలు విధి విధానాలను పాటించాలని, నామినేషన్‌లను సూచించిన తేదీల్లో ఉదయం 11నుండి 3గంటల లోగా అందజేయాలన్నారు. నామినేషన్లను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ ఆఫీసర్ స్వీకరిస్తారని, వరంగల్ లోక్‌సభ స్థానం ఎస్‌సిలకు రిజర్వ్ అయినందున నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు సంబంధిత మండల తహశీల్దార్‌చే ధవీకరించిన కుల ధ్రువీకరణ పత్రంతో పా టు నామినేషన్ రుసుము రూ.12,500 చెల్లించాల్సి ఉంటుందని తెలి పారు.

ఎన్నికల్లో పోటీ చేయాలని భావించే



ఇతర ప్రాంతాలకు చెందిన ఎస్‌సి వర్గానికి చెందిన అభ్యర్థులు నామ పత్రాలు దాఖలు చేయాలనుకుంటే సంబంధిత కుల ధ్రువీకరణతో పాటు ఓటరు జాబితాలో వారి పేరు ఉండి రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిచే ఓటరు సర్టిఫికేషన్ ధవీకరణ పొందాల్సి ఉంటుందని, నామినేషన్‌కు చివరి రోజైన(25వ తేదీన) మధ్యా హం 3గంటల తర్వాత నామినేషన్లు స్వీకరించమని స్పష్టం చేశారు. నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు ఐదుగురిని మాత్రమే లోనికి అనుమతి ఉంటుందని,ఎన్నికలు ముగిసే వరకు (ఎన్నికల ప్రవర్తన నియమావళి) మోడల్ కోడ్ ఆఫ్ కండక్టర్ అమలులో ఉంటుందని, ఎన్నికల సంఘం సూచించిన నిబంధనను తూచా తప్పకుండా పాటించాలన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌ల వివరాలు సెక్టార్ల వారి వివరాలు పోలింగ్ కేంద్రాల వివరాలు వెబ్ కాస్టింగ్ సంబంధిత అంశాలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఏఆర్‌ఓ తెలిపారు.ఈ సమావేశంలో తహసిల్దార్లు మహమ్మద్ ఇక్బాల్, నాగేశ్వరరావుతో పాటు పార్టీల ప్రతినిధులు జన్ను అనిల్ (బీఎస్పీ), రవి(బీఆర్ఎస్), బాకం హరిశంకర్ (బీజేపీ), దాసరి రాజేష్ (కాంగ్రెస్) పాల్గొన్నారు.



నోడల్ అధికారులు నిబద్ధతతో పని చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

పార్లమెంట్ ఎన్నికలలో జిల్లా నోడల్ అధికారులు నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్ని కల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఆదనపు కలెక్టర్ సంధ్యా రాణితో కలిసి జిల్లా నోడల్ అధికారులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి, అనుమతులు, ఎంసీ ఎంసీ, ఫిర్యాదుల పరిష్కరణ, అక్రమ డబ్బు, నామి నేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ పేపర్ నిర్వహణ, ఎన్నికల సిబ్బంది నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన ప్రతి అంశంపై నోడల్ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ నెల 18 నుండి ఏప్రిల్ 25 వరకు వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నామి నేషన్ల స్వీకరణ దష్ట్యా కావాల్సిన ఏర్పాట్లను సమర్థంగా నిర్వహించేందుకు అధికారులకు తగు సూచనలు చేశారు. జిల్లా నోడల్ అధికారులు సంబంధిత అంశాలపై ప్రతిరోజు నిర్ణీత నమూనాలో నివేదికలు సమర్పించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, డిఆర్డిఓ కౌసల్య దేవి, డిపిఓ కల్పన, జెడ్పీసీఈవో రామిరెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి బాలకష్ణ, డిబిసిడివో పుష్పలత, డిఎస్డిడిఓ సౌజన్య, తదితర నోడల్ ఆఫీసర్లు కలెక్టరేట్ పరిపాల అధికారి శ్రీకాంత్ ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
A R B NO. 403 of 2021.

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Legal Officer RAMPUR , Branch,V Ramesh S/o Kanakaiah Aged about 32 Years,R/o. Karimangar ....Disputant

VERSUS

NAVYA SRI DUPAKI & Others
1. Navya Sri Dupaki, W/O. Kamalakar, Aged About: 44years, Occ: House Wife, R/O. H.No.8-3-208/1/4, Ngo S Colony, Bhagath Nagar, Karimnagar, Telangana.
3. Hanok Chandavolu, S/O. Vandanam, Aged About 46 Years, Occ: Sub Inspector Of Police P.T.C Karimnagar, R/O. H.No.0, Ram Nagar, Karimnagar, Karimnagar,Telangana.
4. Buchi Reddy Kalasani, S/O. Bakki Reddy, Aged About 58 Years, Occ: C.I. P.T.C Karimnagar,R/O. H.No.3-22, Jamandlapally, Mahabu babad, Warangal,Telangana.
6. Kamalakar Dupaki, S/O. Mallaiah, Aged About 57 Years, Occ: S.I. P.T.C Karimnagar, R/O. H.No.8-3-201/1/4, Ngos Colony, Bhagath Nagar, Karimnagar, Telangana. .... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 30-04-2024 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

పెట్రోల్ బంకులో మహిళా సిబ్బందికి లైంగిక వేధింపులు

- టాయిలెట్స్‌లో సెల్‌ఫోన్స్ పెట్టి బ్లాక్ మెయిలింగ్
- ఎంత కావాలని రేటు ఫిక్సింగ్ చేస్తూ అవహేళన
- మేనేజర్, సూపర్‌వైజర్ల పైశాచికానందం
- యజమానికి విన్నవించినా పట్టించుకోలేనితనం
- ఇటీవలే వెలుగుచూసిన వైనం

నవతెలంగాణ-హసన్‌పర్తి

వరంగల్ నగర పోలీసు కమిషనరేట్ హసన్‌పర్తి మండల పరిధిలోని ఓ పెట్రోల్ బంకులో మహిళా సిబ్బందిని లైంగికంగా వేధిస్తున్నట్టు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. దీంతో ఆ పరిధిలోకి వచ్చే ఓ పోలీసు అధికారి ఆ మహిళా సిబ్బందిని ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని ఎంత చెప్పినా వినకపోవడంతో చేసేదేమీలేక వెనుదిరిగినట్టు సమాచారం. భర్తను కోల్పోయి పిల్లలను పోషించుకునేందుకు పొట్టకూటికోసం పెట్రోల్ బంకులో చేరిన ఓ వితంతు మహిళ ఉద్యోగం కోసం తన బాధను దిగమింగుకుని ఫిర్యాదు చేయకపోవడం తోటి సిబ్బందిని విస్మయానికి గురిచేసింది. అంతేకాకుండా పెట్రోల్ బంకులోని టాయిలెట్‌ను వెళ్లేందుకు అనుమతి తీసుకున్న మహిళా సిబ్బందిని లొంగదీసుకునేందుకు వారు వెళ్లేటాయిలెట్ గదిలో రహస్యంగా సెల్‌ఫోన్‌ను అమర్చి వీడియో చిత్రీకరించి బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నట్టు ఆరోపణలు న్నాయి. మహిళా సిబ్బంది నిలదీసే సమయంలో దుర్భాషలకు అలస్యంగా వస్తే వారిపై మేనేజర్, సూపర్‌వైజర్లు తప్పుడు ఆరోపణలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తూ వారిని లొంగదీసుకునేందుకు యత్నిస్తున్నట్టు విమర్శలున్నాయి. మహిళా సి బ్బందితో సంబంధిత మేనేజర్, సూపర్‌వైజర్లు నీకు ఎంత కావాలి లక్షా...? రెండు లక్షలా...? అంటూ మహిళా సిబ్బంది బంబీ సతను అవహాస్యం చేస్తూ లైంగిక వేధింపులకు గురిచేస్తున్నట్టు పలువురు మహిళా సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఓ పెట్రోల్ బంకులో ఆ మహిళా సిబ్బంది వేధింపులు భరించలేక యజమానికి వివరించే ప్రయత్నం చేయగా పట్టించుకోలేనంతో వ్యవహరించగా ఆ బాధిత మహిళా మీడియాను ఆశ్రయించి న్యాయం కోసం వేడుకున్నట్టు సమాచారం. దీంతో ఆ బంకు ఎస్సై మేనేజర్ గుండెపోటు నటనతో ఆసుపత్రిలో చేరినట్టు చెబుతున్నట్టు తెలిసింది. ఇలాంటి ఘటన లు ఎన్నో జరుగుతున్నా అవమాన భారంతో బాధితులు వెలుగులోకి వచ్చినప్పటికీ వారికి న్యాయం జరగకపోవడంపై పలుఅనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓ వైపు యాజమాన్యం బాధితులపై కక్షపూరిత వ్యవహారంతో ఉద్యోగం నుంచి తీసి వేస్తే కుటుంబం రోడ్డున పడుతుందని బాధితులు తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకోలేక మధనపడుతూ భయంతో ఉద్యోగం చేస్తూ కాలం వెళ్లదీస్తున్న వీరిని ప్రభుత్వం కాపాడి వారికి భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు. ఉ

ఇంటర్ విద్యాశాఖ అధికారిని తొలగించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా హనుమకొండ నగరంలో ప్రైవేట్ జూనియర్ కాలేజీలు వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తూ, ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జిల్లా ఇంటర్‌విద్యాశాఖ అధికారి (డీఐఈఓ)ని పదవి నుండి తొలగించాలని డీవైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు వేసవిలో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటనలు చేసినా ఇప్పటివరకు ఏ ఒక్క కాలేజీపై చర్యలు తీసుకోలేదని కేవలం నామమాత్రంగానే ప్రకటనలిస్తూ ఆర్భాటంగా ప్రచారం చేస్తున్నారు తప్పితే ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలికే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికే హనుమకొండ నగరంలో సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న రెజొనెన్స్, ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న టీఎంసీ కాలేజీలపై ఫిర్యాదు చేసినా ఇంతవరకు చర్యలు తీసుకున్న దాఖలాలులేవన్నారు. ప్రైవేటు కళాశాలలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న డీఐఈఓపై చర్యలు తీసుకోవాలని తిరుపతి డిమాండ్ చేశారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్‌సైన్స్ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ 6,4 సెమిస్టర్ పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలు మే 8వ వరకు నిర్వహించబడతాయని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి వసతి, నిరంతరం కరెంటు, మెడికల్ ఎమర్జెన్సీని కూడా ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

ఉద్యోగం రాలేదని విద్యార్థి ఆత్మహత్య

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఉద్యోగం రాలేదని మనస్తాపంతో విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సోమవారం ఆర్సాల లో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం మండలంలోని అర్సాలపల్లికి చెందిన ఆకుల భారత దేవేందర్ దంపతుల పెద్ద కుమారుడు రంజిత్ (30) 2022 పోలీసు నోటిఫికేషన్ నుంచి ప్రస్తుతం మూడు పర్యాయాలు పోలీస్ ఉద్యోగం కోసం ప్రయత్నించాడు. అయినప్పటికీ పోలీసు ఉద్యోగం రాకపోవడంతో మనస్తాపం చెందిన రంజిత్ సోమవారం ఉదయం ఇంట్లో ఎవరులేని సమయంలో లుంగీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు మృతుని తల్లి భారత పేర్కొంది. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ సురేష్ తెలిపారు.

అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

నవతెలంగాణ-నయీంనగర్



గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ లోని 56వ డివిజన్ సప్తగిరి కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు కొంకా హరిబాబు పాల్గొని తనవంతు సహకారంగా రూ.1,00,116లు ఆలయ అభివృద్ధి కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు జనప సారంగపాణి, భూక్యా శంకర్ నాయక్, మనింద్రనాథ్, కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-హనుమకొండ



కాయిపేట జాగీర్ ఉన్నత పాఠశాల 1995-96 ఎస్ఎస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆయిస్ట్ లీఫ్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. 29 ఏళ్ల తరువాత వారంతా ఒక చోటచేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ స్నేహితులు చేస్తూ విద్యార్థి దశలో వారి చిలిపి చేష్టలు నెమరువేసుకుంటూ సంతోషంగా గడిపారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు రాజేందర్, నరేందర్, రవీందర్, కిరణ్ కుమార్, రమదేవిలను శాలువతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు పొందారు. సుమారు 70మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరడంతో సందడి నెలకొంది. పూర్వ విద్యార్థులు, గురువులు చనిపోయిన వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంద సాల్మన్, నీరటి శంకర్, జ్యాలమల్లు, కోడం సురేష్, ఎస్.రవి, పొరుచంటి కరుణాకర్, గోపాల లక్ష్మీ నారాయణ, బొల్లం శ్రీనివాస్, రాజేష్, రవి, కుమార్ సింగారపు విజేలియ, గుండు సంధ్యారాణి, స్వప్న, శ్రీదేవి, సంధ్య, మాధవి, రజిత, రజని, స్వర్ణలత, సుమలత, సుభద్ర పాల్గొన్నారు.

చెరువులో పసికందు మృతదేహం

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలంలోని గోపాల్‌పూర్ చెరువులో గుర్తుతెలియని పసికందు మృతదేహం కనిపించడంతో బాటసారులు 100కు సమాచారం అందించగా వెంటనే సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై గోదారి రాజ్ కుమార్‌లు చెరువు వద్దకు వెళ్లి మృతదేహాన్ని బయటకు తీశారు. కొంతమంది గ్రామస్తులను విచారించగా ఎవరో తెల్లి ఇక్కడ వదిలిపెట్టినట్టు అని వాళ్ళు కనబడుతుందని పోలీసులకు వివరణ ఇచ్చారు. పసికందును పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించినట్టు సీఐ తెలిపారు.

కడియం కావ్య గెలుపు ఖాయం

నవతెలంగాణ-దామెర

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం గెలుపు ఖాయమని దామెర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మన్యం ప్రకాష్ రెడ్డి అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ అధ్యక్షులు శక్తి వంచన లేకుండా బూత్‌స్థాయి అధ్యక్షులతో కలిసి కలిసికట్టుగా ఎంపీ టికెట్ కావ్య ముకు మద్దేల కృషి చేయాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో 100 రోజుల్లోనే 30వేలమందికి ఉద్యోగాలు,మహిళలకు ఉచితప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నారని వీటిని ప్రజలు గ్రహిస్తున్నారన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలం కోతులనడుమ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ఎన్పీడీసీఎల్ ఏఈ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నందున కోతులనడుమ సబ్‌స్టేషన్ పరిధిలో కోతులనడుమ, శాంతినగర్, వల్లాపూర్, వీరనారాయణపూర్, చిన్న పాపయ్యపల్లి, పెంచికలపేట ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఆయన తెలిపారు.

వరంగల్ కోటపై జెండా ఎగిరేదెవరిదో ?

- మూడు ప్రధాన పార్టీల అభ్యర్థుల మూలం ఒకటే
- విలక్షణమైన తీర్పు ఉంటుందని విశ్లేషకుల అంచనా



నవతెలంగాణ-హన్మకొండ

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వరంగల్ పార్లమెంట్ స్థానంలో అనూహ్యంగా సమీకరణలు మారుతున్నాయి. వరంగల్ పార్లమెంట్ స్థానానికి మూడు ప్రధానపార్టీల అభ్యర్థులను ఆయా పార్టీలు నాటకీయ పరిణామాల మధ్య ప్రకటించాయి. కానీ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మూడు ప్రధానపార్టీల అభ్యర్థుల మూలాలు ఒక్కటే కావడం, ముగ్గురు అభ్యర్థులు గత ఎన్నికల్లో నాడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కు చెందిన వారే కావడం గమనార్హం. బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్, కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ వీరందరూ గత ఎన్నికల వరకు బీఆర్ఎస్‌లో ఉన్న వారే ఇప్పుడు వీరు ముగ్గురు మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులుగా ఎన్నికల్లో పోటీ పడటం విశేషం. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటి పోవడంతో జిల్లాలో సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి.

ఆశ్చర్యపరచిన కాంగ్రెస్ నిర్ణయం...

వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఉన్న 12 స్థానాల్లో పది స్థానాలు గెలుచుకుని మంచి ఊపుమీదున్న కాంగ్రెస్ అభ్యర్థి విషయంలో తీసుకున్న నిర్ణయం అందర్నీ ఆశ్చర్యపరిచింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో జిల్లాలో ఉన్న కాంగ్రెస్ నాయకులు తమకే పార్లమెంట్ సీటు వస్తుందని దాదాపు 14 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో జిల్లా నుండి ప్రధానంగా దొమ్మాటి సాంబయ్య, పెరుమాండ్ల రామకృష్ణ, డాక్టర్ జన్నపురం శ్రీతి, సింగపురం ఇందిరా, పెరుమాండ్ల అనిల్, నమిండ్ల శ్రీనివాస్, ఆధ్యాత్మిక దయాకర్ తదితరులు టికెట్ కోసం తీవ్రంగా పోటీపడ్డారు. కొందరైతే తమకే సీటు వచ్చిందని ప్రచారం కూడా చేసుకున్నారు. అయితే దీనంతంటిని కాదని కాంగ్రెస్ అధిష్టానం బీఆర్ఎస్ నుండి టికెట్ తెచ్చుకొని ప్రచారం చేసుకుంటున్న కడియం కావ్యను తన ఇంటికి వెళ్లి బ్రతిమలాడి తమ పార్టీలో సభ్యత్వం లేకున్నా టికెట్ కేటాయించి అందర్నీ ఆశ్చర్యపరిచింది. అయితే ఎంతోమంది పార్టీ అధికారంలోకి రావడం కోసం కష్ట చేసిన వారిని కాదని కడియం శ్రీహరిని నమ్మి ఆమె కూతురికి టికెట్ కేటాయించడం నిజంగా కాంగ్రెస్ స్వయంకృతాపరాధమే. ఆమెకు సొంత పార్టీ నాయకులు సహకరిస్తారా లేదా అన్నది ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే

అభ్యర్థి పైనే బీజేపీ ఆశలు...

మరో జాతీయ పార్టీ అయిన బీజేపీ కూడా మరోసారి మోడీ ఛరిష్మాతో అధికారంలోకి వస్తామని మోడీ సిద్ధాంతాలు గల పార్టీ అని గొప్పలు చెప్పుకుంటూ ప్రాంతీయ పార్టీ (బీఆర్ఎస్)లో గత అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేటలో ఓడిపోయిన అభ్యర్థి ఆరూరి రమేష్‌ను నాటకీయ పరిణామాల మధ్య బ్రతిమలాడి తమ పార్టీలో చేర్చుకుని తెల్లవారే టికెట్ కేటాయించింది. అయితే బీజేపీలో కూడా మోడీ చరిష్మాను కాదని తమ అభ్యర్థి అయిన ఆరూరి రమేష్ మీదనే ఆధారపడి ప్రచారం చేసుకుంటుంది.

షాక్‌లో బీఆర్ఎస్...

గత ఎన్నికల్లో ఓడిపోయినా ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో తమ సత్తాచాటి తిరిగి పూర్వ వైభవం తీసుకురావాలనుకుంటున్న బీఆర్ఎస్ అన్ని పార్టీలకన్నా ముందుగా కడియం శ్రీహరిని నమ్మి తనకూతురు కావ్యకు కేటాయించింది. ఆమె కూడా తన తండ్రి అండతో వర్ధన్నపేట నుండి ప్రచారానికి కూడా శ్రీకారంచుట్టింది. తనకు టికెట్ కేటాయించినందుకు కేసీఆర్ ను కలిసి కృతజ్ఞతలు కూడా తెలిపింది.

కానీ ఎవరు ఊహించని విధంగా తెల్లవారే సరికి తన తండ్రితో సహ కాంగ్రెస్ పార్టీలో చేరి నమ్మిన కేసీఆర్‌కు షాక్ ఇచ్చారు. ఆ షాక్ నుండి తేరుకున్న కేసీఆర్ వారం రోజులపాటు అనేక కసరత్తులు చేసి స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు టికెట్ కేటాయించినట్టు ప్రచారం జరిగినా చివరి నిమిషంలో 2001 నుండి తన వెంట ఉన్న హనుమకొండ జెడ్పీచైర్మన్ సుధీర్ కుమార్ కు టికెట్ కేటాయించడంతో మూడు ప్రధాన పార్టీల అభ్యర్థుల ఎంపిక వివిధ నాటకీయ పరిణామాల మధ్య ముగిసింది. ఇక కేవలం 20 రోజుల్లోనే జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంటు స్థానంలో ముగ్గురు అభ్యర్థులు వినూత్నంగా ప్రచారం చేసుకుంటున్నారు.

ఇప్పుడు ఎవరికి ఓటు వేయాలి ? ఎవరిని గెలిపించాలి ? అనేది వరంగల్ ఓటరు చేతిలో ఉంది. ఖచ్చితంగా విలక్షణమైన తీర్పు ఉం టుందనేది రాజకీయ విశ్లేషకుల అంచనా..

ఓటు అడిగే హక్కు కోల్పోయిన బీఆర్ఎస్ నేత కేసీఆర్

- ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రజలు నమ్మి అధికారమిస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి అధికారం కోల్పోయిన తర్వాత ఇప్పుడు బస్సు యాత్ర పేరిట ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న కేసీఆర్ తెలంగాణ ప్రజలను ఓటు అడిగే హక్కు కోల్పోయిన విషయాన్ని మర్చిపోతున్నాడని తెలంగాణ ఉద్యమకారుల వైద్యుడు, సామాజిక, ఆర్థిక వేత్త ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ అన్నారు. సోమవారం హనుమకొండలో తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ కు ఓటు వేయడమంటే ఏ ఒక్క అభ్యర్థిని కూడా గెలవకుండా చూడాల్సిన అవసరం ఉందని ఉద్యమకారులకు పిలుపునిచ్చారు. గత పదేళ్లలో ప్రజల గొంతుకలైన ప్రతిపక్షాలను లేకుండా చేయడంతో పాటు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి, ప్రశ్నించే గొంతులను అణచివేసిన విధానం ప్రజలు గమనించారని తెలిపారు. లను టీడీపీ ఖాళీచేయడమే కాకుండా ప్రజల భూములను, ఖనిజ ఆస్తులను ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టి చరిత్ర సృష్టించారన్నారు. కేసీఆర్ కుమార్తె కవిత లిక్కర్ స్కామ్‌లో తీహార్ జైల్లో కూర్చున్నాడని కుటుంబానికి దగ్గర బంధువులకు అధికారాలను అందినంత దోచిపెట్టారని ఉద్యమకారుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేని కేసీఆర్ ప్రజల జీవితాల్లో అభివృద్ధిని విధ్వంసం చేసిన చరిత్ర బీఆర్ఎస్‌దన్నారు. ప్రజలు జీవితం ఎన్నికల్లోనే తగిన గుణపాఠం చెప్పి ప్రగతి భవన్ నుండి గెంటి వేశారని పేర్కొన్నారు. ఓటమిపాలై ప్రతిపక్షానికి పరిమితమైన బీఆర్ఎస్ ఎక్కువకాలం ప్రతిపక్షం గురించి ఆలోచన వచ్చిన కేసీఆర్ కు మరోసారి తగినశాస్తి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత ప్రభుత్వానికి మరొక 6 నెలల సమయం ఇచ్చి పథకాలఅమలు చేయడానికి అవకాశం ఇవ్వాలని ఉద్యమకారులు అందరన్నారు.

అధికారాలు కట్టబెట్టి ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ప్రజలు మరింత సమయం ఇచ్చి వారు బలపరిచిన అభ్యర్థులను పార్లమెంటుకు ఎంపిక చేసుకొని అత్యధిక సంఖ్యలో సభ్యులను పంపించి ఒక సుస్థిర రాష్ట్ర ప్రభుత్వాన్ని నడపడానికి తెలంగాణ ప్రజలు ఓటర్లు ఉద్యమకారులు సహకరించవలసిన అవసరం ఉందని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ కె.వీరస్వామి,చింతకింది కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-సుబేదారి



మే 13వ తేదీన జరగనున్న లోక్ సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశపుహాల్‌లో జిల్లా ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల నోడల్ అధికారులతో ఈవీఎంలు, ఎలక్టోరల్ రోల్, పోలింగ్ సిబ్బంది-ఎన్నికల నిర్వహణకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు, పోలీస్ భద్రత, ఎన్నికల కోడ్ అమలు తీరు నుండి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు. కేసుల నమోదు వివరాలు, ఏయే ప్రాంతాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ఎస్ఎస్టీ, ఎఫ్ఎస్టీ,ఎంసీసీ, మెటీరియల్ మేనేజ్ మెంట్, రవాణా, ఐటీ, స్వీప్ ఆధ్వర్యంలో చేపట్టిన, చేపట్టనున్న కార్యక్రమాలు, ఎన్నికల వ్యయ పరిశీలన, సివిజిల్ కు వచ్చిన ఫిర్యాదులు, పెయిడ్ న్యూస్, పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ వివరాలు, కమ్యూనికేషన్, తదితర విభాగాల నోడల్ అధికారులతో వివరాలను అడిగి తెలుసుకుని వాటిపై చర్చించారు. తదుపరి కార్యాచరణకు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ ఈ సమావేశంలో నోడల్ అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఎన్నికలలో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ ఆధ్వర్యంలోనిర్వహించే అవగాహన, చైతన్య కార్యక్రమాలు విరివిగా చేపట్టాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే లోక్ సభ ఎన్నికల్లో జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు ఓటర్లను చైతన్యవంతం చేసేలా సామాజిక మాధ్యమాలలో కూడా ప్రచారాన్ని సాగించాలన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషిచేయాలన్నారు. ఎక్కడ కూడాఇబ్బందులు లేకుండా ఆయా నోడల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలకు మేరకు సమర్థవంతంగా ఎన్నికల నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ మహమ్మద్ అబ్దుల్ బారి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కె. నారాయణ, జడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్డీవో నాగపద్మజ, డీపీవో లక్ష్మీ రమాకాంత్, డీఈవో డాక్టర్ అబ్దుల్ హై, డీఎస్ఓ నాగేశ్వర్ రావు, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, హనుమకొండ, కాజీపేట, పరకాల ఏసీపీలు దేవేందర్ రెడ్డి, తిరుమల్,కిషోర్ కుమార్, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్‌బాబు, అగ్రికల్చర్ జెడి రవీందర్ సింగ్, ఎల్‌డీఎం శ్రీనివాస్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

నకిలీ సర్టిఫికెట్ల తయారీ ముఠా అరెస్ట్

నవతెలంగాణ-కమలాపూర్

నకిలీ యజమాన్య ధ్రువీకరణపత్రం సృష్టించి పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు సీఐ హరికృష్ణ తెలిపారు. సోమవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కమలాపూర్ మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన ఒక ఇంటి యాజమాన్య ధ్రువీకరణ పత్రం నకిలీవి సృష్టించి ఆర్థికంగా లబ్దిపొందాలనే ఉద్దేశంతో శనిగరం గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసినట్టు పోలీసులు తెలిపారు. మండలంలోని శనిగరం గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవళిక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా నిందితులు శనిగరంకు చెందిన బండి పరమేశ్వర్, బత్తినివానిపల్లి గోపాల్‌పూర్ చెందిన సంఘ నరేష్, జనగామకు చెందిన గూడ రాజకిరణ్‌గా గుర్తించినట్టు తెలిపారు. ముగ్గురి అరెస్ట్ చేసివారి నుంచి యాజమాన్య ధ్రువీకరణ పత్రం సృష్టించడానికి ఉపయోగించిన లాప్‌టాప్‌ను సీజ్ చేసి వారిని నిందితులను కోర్టు అనంతరం మొబైల్ తరలిస్తారని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్టు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ హరికృష్ణ మాట్లాడుతూ ఫోర్జరీ సంతకాలు నకిలీ పత్రాలు సృష్టించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎంపీ ఎన్నికల్లో ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి

- ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అధ్యక్షులు మంద నరేష్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్టు కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమకారుడు, ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ పేర్కొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయపార్టీలు కేవలం తెలంగాణ ఉద్యమకారులకు ఎంపీ టికెట్ ప్రకటించకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులను వివిధ రాజకీయ పార్టీలు ఎంపీ టికెట్ ఇవ్వకుండా మోసం చేశాయని పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ ఎంపీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్నట్టు స్పష్టం చేశారు. స్వార్థ ప్రయోజనాలకోసం పార్టీ లు మారుతున్న రాజకీయ నాయకులను ప్రజలు నమ్మవద్దని రాబోయే ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

నిత్యం విద్యార్థుల సమస్యలపరిష్కారం కోసం పోరాడుతున్న నాకు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పార్లమెంట్ ఎన్నికల్లో నాకు అండగా ఉండాలని అన్నారు. ఎంపీగా గెలిపిస్తే నీతి నిజాయితీగా పనిచేస్తూ సమస్యల కోసం పోరాటం చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు అరుణ్‌జ్యోతి, వివేకానంద్, సిద్ధు, నవీన్, కిరణ్, సాయి, వెంకటేష్, సందీప్, కళ్యాణ్, సురేష్, రాజు, రమేష్, నరేందర్, సూర్య దిలీప్ శివ తదితరులు పాల్గొన్నారు.



రైలు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి



రైలు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగా యాలైన ఘటన సోమవారం జయగిరి రైల్వే గేటు వద్ద చోటు చేసుకుంది. 108 అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం కాగజ్‌నగర్‌కు చెందిన సయ్యద్ ఫిరోజ్ సోమవారం ఉదయం సికింద్రాబాద్ నుంచి కాగజ్‌నగర్‌కు వెళుతున్న ఎక్స్‌ప్రెస్ లో ప్రయాణిస్తున్నాడు. ఈ క్రమంలో జయగిరి రైల్వే గేటు వద్దకు చేరుకునే సరికి ఫిరోజ్ కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ నుంచి కిందపడిపోగా రెండు కాళ్లు పూర్తిగా విరిగిపోయాయి. రైల్వే గేట్‌మెన్ 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా ఎల్కతుర్తి అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ సతీష్, అంబులెన్స్ పైలెట్ అనిల్‌కుమార్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని తీవ్రగాయాల పాలైన ఫిరోజ్‌కు ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన చికిత్స నిమిత్తం ఎంజీఎం తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని ఎంజీఎం వైద్యులు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే 108 టోల్ ఫ్రీ నెంబరుకు సమాచారం అందించిన వెంటనే తక్షణమే స్పందించి బాధితుడికి ప్రాథమిక చికిత్స అందించి అతని ప్రాణాలు కాపాడిన అంబులెన్స్ సిబ్బందిని స్థానికులు అభినందించారు.

నేడు కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం : జీఎస్ఆర్

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి పట్టణంలోని కుందూరుపల్లిలో ఎస్ఆర్ గార్డెన్‌లో మంగళవారం నిర్వహించనున్న వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశానికి ప్రతి గ్రామం నుండి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

30 క్వింటాళ్ల బియ్యం పట్టివేత

నవతెలంగాణ-కమలాపూర్

అక్రమంగా నిల్వచేసిన 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్టు సీఐ హరికృష్ణ తెలిపారు. సోమవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు అంబాలకు చెందిన బొమ్మ శ్రీనివాస్, బొయిని అలుస్వామి ఇద్దరి ఇండ్లలో అక్రమంగా పీడీఎస్ బియ్యంను కలిగి ఉన్నారన్న సమాచారం మేరకు వారి ఇళ్లలో తనిఖీ చేసి 15 క్వింటాళ్ల చొప్పున ఇద్దరి ఇండ్లలో 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్టు తెలిపారు. రేషన్ బియ్యాన్ని ఇద్దరి వద్ద నుంచి స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసి అప్పగించినట్టు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వీరభద్రరావు, కానిస్టేబుల్ వెంకటరమణ, రైటర్ మోహన్ పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు ఉధృతం

నవతెలంగాణ-హనుమకొండ

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు ఉధృతం చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు కర్రె బిక్షపతి పిలుపునిచ్చారు. సోమవారం బాలసముద్రంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి ప్రజీత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఎన్నికల సరళిని పకడ్బందీగా అమలు చేయాలి

- ఆర్డీఓ డీఎస్ వెంకన్న



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఎన్నికల సరళిని పకడ్బందీగా అమలు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి డీఎస్ వెంకన్న అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో సెక్టోరియల్ అధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో అంగవైకల్యం కలిగిన వారికి ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నియమావళిని బాధ్యతగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల తహాశీల్దార్లు, ఉప తహాశీల్దార్లు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలం తాటికొండ గ్రామంలో విద్యార్థుల సమ్మేళనం సోమవారం ఘనంగా జరిగింది. 2003-04 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్నారు. చదువుకున్న పాఠశాలను సందర్శించి నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అప్పటి గురువులు శాంతయ్య, రామచందర్, చంద్రశేఖర్, రవీందర్, వెంకన్న, కుమారస్వామి, కుంభోజు రాములు, ఉబ్బని మల్లేశం, అక్కనపల్లి అంజయ్యలను ఘనంగా సత్కరించారు. ప్రోగ్రాం ఆర్గనైజర్లు రమ, రజిని, సరిత, లలిత, ఆసియా, ఉదయభాను, సునీల్, శ్రావణ్, విజయ్, ప్రదీప్, చిరంజీవి, రాజు, రవి, సంతోష్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



నైతికతని చెప్పే కడియం... ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్

- మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మూడు నెలల క్రితమే బీఆర్ఎస్ శ్రేణులు కడియం శ్రీహరిని నమ్మి, బీఆర్ఎస్ పార్టీకి, స్వరాష్ట్ర కాంక్షకు ఎలాంటి సేవ చేయనప్పటికీ కేసీఆర్ ఆదేశానుసారం నియోజక వర్గ గులాబీ శ్రేణులు, అష్ట కష్టాలుపడి, ముందుండి కడియంను ఎమ్మెల్యేగా గెలిపించారని, కారు గుర్తుపై గెలిచిన అహంకారి కడియం, పార్టీ మారి కాంగ్రెస్ జెండా కప్పుకొని నైతికత గల నాయకుడనంటూ, సిగ్గూ, శరముంటే, ముందుగా బీఆర్ఎస్ పార్టీపై గెలిచిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, మరలా పోటీ చేస్తే, నియోజక వర్గ ప్రజలు హర్షిస్తారని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ధ్వజమెత్తారు. సోమవారం నియోజక వర్గ కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడియం శ్రీహరి బ్లాక్ మెయిల్ రాజకీయాలు కొత్తేమీ కాదని, ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తనకు ఇటీవల ఎమ్మెల్యేగా అడ్డుపడితే అంబేడ్కర్ సాక్షిగా బ్లాక్ మెయిల్ రాజకీయాలు అంతం కావాలి, ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని నినదించినట్లు గుర్తుచేశారు. జనగామ నియోజకవర్గాన్ని ఇన్చార్జిగా వహించాలని కేసీఆర్‌ఆదేశిస్తే ఈరెండునియోజకవర్గాలను బీఆర్ఎస్ ఖాతాలో గెలిపించిన ఘనత తనదేనని అన్నారు. రైతు సమితి అధ్యక్షుడుగా కొనసాగిన ప్రభుత్వం రాకపోవడంతో, కెసిఆర్ ఎంపీ టిక్కెట్ ఇస్తానని, ఇచ్చే క్రమంలో కడియం శ్రీహరి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసి, తన కూతురికి ఎంపీ టిక్కెట్టు తనకు మంత్రి పదవి ఇస్తేనే బీఆర్ఎస్‌లో కొనసాగుతానని లేదంటే కాంగ్రెస్ వాళ్లు పిలుస్తున్నారని బ్లాక్ మెయిల్ చేసినట్లునిస్సిగ్గుగాడిమాండ్‌చేసి, కేసీఆర్, కేటీఆర్, ఇతర నాయకుల దగ్గర ఫైసల్ డిమాండ్ చేసినట్లుగా ఆరోపించారు. నమ్మకద్రోహి కడియం శ్రీహరి, నీచుడు, చండాలుడని ప్రజలకే అర్థమవుతున్నదని ధ్వజమెత్తారు. పరిగే ఏరినట్లుగా ఇతర నాయకులను కూడా డబ్బులు వసూలు చేసి అన్ని మూటగట్టుకొని పదవుల కోసం బేరమాడి కాంగ్రెస్‌తో పదవుల బేరమాడి కాంగ్రెస్ పార్టీలో చేరడమంటే నిజంగా దేశ యావత్తు సమాజం చీదరించుకుంటుందని అన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీకి సేవ చేయాలని, నియోజకవర్గ ఇన్చార్జిగా బీఆర్ఎస్ బలపరిచిన వరంగల్ లోక్ సభ ఎంపి అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కడియం కావ్య ఇప్పటికే ఓడిపోయిందని, ప్రజలలో మూడో స్థానానికి చేరుకుందని, కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఎందుకు ఇచ్చిందో ఆ పార్టీకే తెలవదని అన్నారు. ఇప్పటికే కడియం కులం విషయంలో వివాదం, రిజర్వేషన్లకే అర్హుడే కాదని, బిడ్డేమో మతాంతర వివాహం చేసుకొని ఆమె కూడా కులమే కాదని చెప్పేసి ప్రచారం జరుగుతున్నదని అన్నారు. నియోజక వర్గ ప్రజలే కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గాన్ని రాబోయే రోజుల్లో తాను అత్యధిక మెజారిటీ వచ్చేందుకు, పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు సర్వ శక్తులు ఒడ్డుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల కుమార్, అక్కనపల్లి బాలరాజు, మహేందర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, తాటికొండ సురేష్ కుమార్, చల్లా చందర్ రెడ్డి, మునిగాల రాజు, కోఆప్షన్ సభ్యులు మహబూబ్ బాషా, పొన్నం రంజిత్, పెంతల రాజ్ కుమార్, గూడ కిరణ్, కనకం గణేష్,మాతంగి దేవయ్య, శ్రీనివాస్, గొడుగు సంజీవ, ప్రసాద్ బాబు, ఆకారపు అశోక్, గాదే రాజు, చిట్టి బాబు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని శివునిపల్లిలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)రోహిత్ సింగ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వరి ధాన్యం తేమ శాతాన్ని పరికరంతో స్వయంగా పరీక్షించారు. అంతటా కొనుగోళ్లు ప్రారంభమయ్యేలా తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు రైతులవారీగా ధాన్యం తేమ శాతం పరిశీలన చేసి, వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసే ప్రక్రియలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరిక చేశారు. మండల పరిధిలో అన్ని వరి కొనుగోలు కేంద్రాలలో, ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం చేయాలని ఆయా కేంద్రాల ఇంచార్జీలకు ఆదేశాలు జారీ చేయాలని కింది అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ వెంకటేశ్వర్లు, ఏపీఎం కడారి కుమారస్వామి, సీసీ ఇంచార్జీ ఉమ, బుక్ కీపర్ లావణ్య కమిటీ సభ్యులు యాదలక్ష్మి, లింగమ్మ ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యానికి బోనస్ త్వరగా ఇవ్వాలి : సీపీఐ

కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యంకు ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా బోనస్ అందించాలని సీపీఐ మండల కార్యదర్శి తోట రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే ధాన్యం తరలించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలల్లో గన్నీ సంచులు, హమాలీ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి సముద్రాల రాజు, రైతులు జీడి ఆశీర్వాదం, బుచ్చయ్య, నర్సయ్య, రమేష్, గట్టయ్య సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కలిసి పని చేద్దాం - ప్రమాదాలను నివారిద్దాం

- ఎస్ఈ వేణుమాధవ్

నవతెలంగాణ-లింగాలగణపురం

కలిసికట్టుగా టీం వర్క్ పనిచేసే విద్యుత్ ప్రమాదాలను నివారణ చేద్దామని జనగామ విద్యుత్ శాఖ సూపరింటెంట్ ఇంజనీర్ వేణుమాధవ్ అన్నారు. సోమవారం మండలంలోని నెల్లుట్ల శివార్ ఆర్టిసి కాలనీ సమీపంలో భ్రమరాంబిక ఫంక్షన్ హాల్‌లో విద్యుత్ ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన సదస్సు డిఈ లక్ష్మీనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జనగామ డివిజన్ పరిధిలోని విద్యుత్ కార్మికులు అధికారుల విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యల పట్ల అవగాహన కల్పించారు. లైన్మెన్లు, లైన్‌ఇన్స్‌పెక్టర్లు ఎల్సీలు తీసుకునే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల చర్చించారు. సమన్వయ లోపంతో ప్రమాదాల బారిన పడుతున్నారని, సమన్వయంతో టీం వర్క్‌గా పనిచేసి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు. చిన్న పొరపాట్లు తప్పిదాల వల్ల కుటుంబాలు వీధిన పడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు విజయ్, ప్రభావతి, జయరాజు, నరసింహారెడ్డి, ఏడీలు ఏఈలు వివిధ సంఘాల యూనియన్ ప్రతినిధులు విద్యుత్తు కార్మికులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లకు చరమగీతం పాడాలి

- పార్లమెంటు ఎన్నికల్లో పాలకుర్తి పౌరుషాన్ని చాటాలి
- ఎర్రబెల్లిని పాలకుర్తి పొలిమేరలు దాటించాలి
- బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేసింది
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





నవతెలంగాణ-పాలకుర్తి

బీజేపీ, బీఆర్ఎస్‌లకు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధం కావాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపు నిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో గల బృందావన్ గార్డెన్‌లో పాలకుర్తి నియోజకవర్గం సమావేశాన్ని ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, భూపాలపల్లి వర్ధన్నపేట ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణరావు, కేఆర్ నాగరాజు, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యలతో కలిసి శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణకు అన్యాయం చేసిన బీజెపికి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటు వేయాలో ప్రశ్నించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. మనువాదం పేరుతో హిందూతత్వాన్ని పెంచి పోషిస్తున్న బిజెపిని పాతాళానికి పంపించాలని పిలుపునిచ్చారు. దేశంలో 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న బిజెపి విభజన చట్టంలోని హామీలను అమలు చేయలేని దద్దమ్మ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఇంకా అవసరమా అని ప్రశ్నించారు. లిక్కర్ స్కామ్లతో, ఫోన్ టాపింగ్‌లతో రాష్ట్రంలో బీఆర్ఎస్ కోరుకుపోయిందని, ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. దయాకర్ రావును పార్లమెంటు ఎన్నికల్లో పాలకుర్తి పొలిమేరలు దాటే విధంగా తరిమికొట్టాలని కార్యకర్తలకు సూచించారు. పాలకుర్తి ప్రాంతం పౌరుషాలకు వీర గడ్డ అని, విప్లవాలకు ఉద్యమాలకు కేంద్ర బిందువు అని అన్నారు. 16 వేల కోట్ల మిగులు రాష్ట్రాన్ని కెసిఆర్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు ఒకటేనని చీకటి ఒప్పందంలోనే పార్లమెంట్ ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. పాలకుర్తిలో ప్రజలు కాంగ్రెస్‌కి అండగా ఉన్నారని, 40 ఏళ్లుగా కార్యకర్తలు కాంగ్రెస్ జెండాను పట్టుకొని అండగా నిలిచారని గుర్తు చేశారు. వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి భూ కబ్జాలకు పాల్పడి వర్ధన్నపేట లో ఓటమిని చవి చూశాడని తెలిపారు. బిజెపికి ఓటమి భయం పట్టుకుందని కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోలేకనే కడియం కావ్య పై వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని తెలిపారు. అనంతరం మాజీ ఎంపీపీ వరె ఎల్లయ్య, బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నరేందర్ పవర్‌లతో పాటు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, మాజీ ఎంపీటీసీలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, జాటోతు హమ్యానాయక్, మండల అధ్యక్షులు గిరగాని కుమార స్వామి గౌడ్, ధారావత్ సురేష్ నాయక్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, తొర్రూరు సొసైటీ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఇండియన్ ఓవర్సీస్ తెలంగాణ చాప్టర్ కార్యదర్శి బొబ్బల రమణారెడ్డి, జిల్లా నాయకులు వంగాల మల్లారెడ్డి, అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు మహిళా నాయకులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్ : కేంద్రంలో మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్నే మారుస్తుందని, తెలంగాణ రాష్ట్రానికి బిజెపి ఏం చేసిందని ఓట్లు అడుగుతుందని, దేశంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అత్యవసరం ఏర్పడిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపూర్ ఇందిరా అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నూకల ఐలయ్య అధ్యక్షులు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల నుండి సుమారు 500 మంది బిఆర్ఎస్, బీజేపీ నుండి కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి మరోసారి బీజేపీ మరోసారి అధికారంలోకి రావాలని చూస్తోందని అన్నారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో అందరం కలిసి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఏమైనా అభిప్రాయ బేధాలు ఉంటే పక్కన పెట్టి అందరం కలిసి ముందుకు వెళ్దాం. ఇందిరతో కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ముందు వరుసలో నిలుపుదాం. త్వరలోనే ఇందిరమ్మ కమిటీలు వేసుకుందామని అన్నారు. రానున్న ఎన్నికలలో ఏ గ్రామంలో ఎక్కువ మెజారిటీ ఇస్తారో వారికే మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. కడియం కావ్య మాట్లాడుతూ స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ప్రజల ఇంటి బిడ్డగా మీ ముందుకు వస్తున్న అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఎక్కడా రాజీ లేకుండా పని చేసే కడియం శ్రీహరి, ఇందిర సహకారంతో అభివృద్ధిలో అగ్ర భాగంలో నిలుపుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, ఎక్స్ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, కోఆర్డినేటర్ పింగిలి వెంకట్ రెడ్డి, ఎక్స్ ఎంపీపీ కట్ట మనోజ్ రెడ్డి, ఎక్స్ మాస్క్ చైర్మన్ బ్రహ్మారెడ్డి, ఎంపీపీ సుదర్శన్, జడ్పిటిసి ఇల్లెందుల బేబీ శ్రీనివాస్, బానోత్ రాజేష్ నాయక్ పాల్గొన్నారు.

పాలకుర్తి రూరల్ : రానున్న పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ పార్లమెంటు అభ్యర్థిగా కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పిలుపు నిచ్చారు.సోమవారం పాలకుర్తిలోని భాషారత్ గార్డెన్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశానికి నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం నుండి కావ్యకు అత్యధిక మెజార్టీ ఓట్లు అందిస్తామన్నారు. కడియం కావ్య కడియం ఫౌండేషన్ ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని వారు అన్నారు. బిజెపి పార్లమెంటు అభ్యర్థి ఆరూరి రమేష్ రైతుల పొలాలు లాక్కో వడం, రియల్ ఎస్టేట్ దందాలు చేయడం వారి నైజం అని పేర్కొన్నారు. నాపై తప్పుడు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ యశస్విని రెడ్డి చేతిలో ఓడిపోయిన దయాకర్ రావు మతిభ్రమించి మాట్లాడు తున్నారని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వాటిని తిప్పి కొట్టాలని అన్నారు. మోడీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇవ్వలేదని తెలిపారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, లెదర్ పార్కు, మెడికల్ జాతీయ కళాశాల మంజూరు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. బిజెపి, బీఆర్ఎస్ లోపయాకార ఒప్పందం కుదుర్చుకొని వరంగల్ పార్లమెంటు నుండి బీఆర్ఎస్ పార్టీకి బలహీనమైన అభ్యర్థిని నామినేట్ చేశారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, నాగరాజు, గండ్ర సత్యనారాయణ, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, ఎంపీ పసునూరి దయాకర్, పాలకుర్తి, కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమార్, గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

ప్రభుత్వ పాఠశాలను ప్రజలే కాపాడుకోవాలి

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఉపాధ్యాయులు విద్యార్థుల నమోదుకు, విద్యాభివృద్ధికి కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలను ప్రజలే కాపాడుకోవాలని వరంగల్-నల్లగొండ-ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం డివిజన్ కేంద్ర పరిధి శివునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు పిచ్చెట్టి చంద్రశేఖర్ రావు అధ్యక్షతన వర్క్ షాప్ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించే ఉన్నత ఉపాధ్యాయులున్నారన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పేరుతో మరో కొత్త పాఠశాలలు ఏర్పాటుకు ప్రయత్నం చేయడమంటే, ఇప్పుడున్న ఊరు బడులను నోరు మూసే కుట్ర అన్నారు. ప్రభుత్వం ఇప్పుడున్న అనేక రకాలైన పాఠశాలలను, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కొన్నిచోట్ల సమీప రెవెన్యూ గ్రామాల్లో విలీనం చేయాలని అన్నారు. అవసరమైన పాఠశాలలను అప్ గ్రేడ్ చేయాలని, సరిపోను విద్యార్థుల సంఖ్య లేని ప్రాథమికోన్నత పాఠశాలలను ప్రాథమిక పాఠశాలలుగా డీ గ్రేడ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్, జిల్లా కార్యదర్శి కందుల శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు తాళ్లపల్లి హేమలత, కోశాధికారి తాడూరి సుధాకర్, జిల్లా కార్యదర్శులు చిక్కుడు శ్రీనివాస్, పత్తి వెంకటాద్రి, యాదవ రెడ్డి, కటకం సుధీర్, జిల్లా 12మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థంగా పనిచేసే జహంగీర్‌ను గెలిపించండి





- ప్రజా సమస్యలపై పోరాటమే సీపీఎం పార్టీ లక్ష్యం
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎల్వి. రమణ

నవతెలంగాణ-జనగామ

ప్రజా పోరాటాల్లో భాగస్వాములై ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎల్వి. రమణలు కోరారు. సోమవారం జనగామ పట్టణంలోని బాణాపురంలో సిపిఎం ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి దస్తగిరి గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో నిర్వహించారు. ఈ ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మోసం చేస్తూ డబ్బు బలంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. సిపిఎం పార్టీ నిరంతరం ప్రజల కోసం ఉద్యమాలు చేసే పార్టీ అన్నారు. ప్రజల కోసం పని చేసే సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సిపిఎం పార్టీ ఒకే స్థానంలో పోటీ చేస్తుందని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలు ఆదరించాలని కోరారు. ఈసారి ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని ఇది అత్యంత ప్రమాదకరమైనదన్నారు.భువనగిరి పార్లమెంట్ స్థానంలో పోటీచేసే అభ్యర్థులందరు కూడా పార్టీలు మారేవారే అని ఎద్దేవా చేశారు. డబ్బు బలం, క్రిమినల్ కేసులు ఉన్న వారిని గెలిపించడం వల్ల దేశానికి నష్టం జరుగుతుందని తెలిపారు. ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే ఎండి. జహంగీర్‌ను ఈ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, నాయకులు చిర్ర రజిత, పి.కల్యాణి, బి.లక్ష్మి, భూనాద్రి, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, నాయకులు చిర్ర రజిత, పి. కల్యాణి, బి. లక్ష్మి, భూనాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి సీపీఎం ప్రచారం...

పేదల పెన్నిధి పోరాటాల వారధి భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి అహల్య కోరారు. పట్టణంలో గిర్నిగడ్డ ఏరియాలో సోమవారం సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జాంగిర్ గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇర్రి అహల్య మాట్లాడుతూ నిరంతరం ప్రజల తరఫున నిలబడుతూ హక్కుల కోసం పోరాడే ఎండి జాంగిర్ సిపిఎం అభ్యర్థిగా ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రైతాంగ పోరాట వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న సిపిఎం దేశ రాజకీయాల్లో విశిష్టత స్థానాన్ని సంపాదించుకుందని అన్నారు.

పేదలు కష్టజీవుల తరఫున నీతి, నిజాయితీతో పోరాడుతున్నదని అన్నారు. బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ లాంటి పార్టీలన్నీ ప్రైవేటీకరణ విధానాలను అమలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా బడా కార్పొరేట్లకు అప్పనంగా కట్టబెడుతున్నాయని, ఒకవైపు అంబానీ, అదానీలకు ప్రభుత్వ సంస్థలకు కట్టబెడుతూనే మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ బిజెపి ప్రజల మధ్య చిచ్చు పెడుతుందని విరించారు. మతాన్ని అడ్డుపెట్టుకొని ఓట్లు రాబట్టాలని పన్నాగాలు పన్నుతుందని అన్నారు. ప్రజా వ్యతిరేక బిజెపి , కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు ఎండి గౌసియా, నాజియా, భాగ్యలక్ష్మి, నరసయ్య, యాదమ్మ రజిత, మల్లమ్మ, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం

- వాటర్ ప్లాంటు పరిశీలన - 'నవతెలంగాణ' కథనానికి స్పందన

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్


మండలంలోని నమిలిగొండ గ్రామంలో తాగునీటికి తండ్లాట అనే కథనానికి ఎట్టకేలకు అధికారులు, ప్లాంటు యాజమాన్యం స్పందించారు. పదేండ్ల క్రితం జీపి తీర్మానంతో భవనం, నీళ్ళు, కరెంటు సౌకర్యం అందిస్తే మారి స్వచ్ఛంధ సంస్థ ఐజల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేసినట్లు సంస్థ అసిస్టెంట్ మేనేజర్ విజయలక్ష్మి గ్రామస్తులతో తెలిపారు. ఈక్రమంలో ఇద్దరు సర్పంచులు మారారని, స్థానిక నిర్వాహకులు నేటికీ సుమారు రూ. 2లక్షలకు పైగా బాకీ ఉన్నట్లు తెలుపగా, ఆగ్రహించిన గ్రామస్థులు గ్రామంలో ఏ ఇంటి పన్ను చెల్లింపు ఆలస్యమైతేనే ఉపేక్షించరాదని, నీళ్ళు సరిగ్గా రాకపోవడం యాజమాన్య పర్యవేక్షణ లోపమే ప్రధాన కారణమని వాదించారు. గత బకాయి ఏమీ లేదని, ఇప్పటికైనా మినరల్ వాటర్ కొనసాగించాలని, లేదంటే ప్లాంటు తొలగిస్తేనే మంచిదని, మిషనరీ గ్రామపంచాయతీకి అప్పగించాలని గ్రామస్థులు తెలిపారు. సంస్థ పైఅధికారులతో మాట్లాడి సమాధానమిస్తానని విజయలక్ష్మి తెలుపగా, స్పెషలాఫీసర్ ఫ్లోరెన్స్ మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వాటర్ ప్లాంటు నిర్వహణ తప్పనిసరని, ఏవైనా చిన్నపాటి సమస్యలైనా సరిదిద్ది, సంస్థ ప్రజలకు శుద్ధనీటిని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి జేసుమణి, ఎంపిటిసి పురుమాని రజాక్ యాదవ్, మోటం ప్రభాకర్, పురుమాని ఐలోని, గాదె రాజు, కందుకూరి ప్రవీణ్, గాదె శ్రీధర్, కోల హరిక్రిష్ణ, సముద్రాల రాజు, పదిర శ్రవణ్, పెండెల రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

స్టేషన్‌ఘనపూర్ : మండలంలోని థానేధార్‌పల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి రాజా రాం మరణించగా సోమవారం మా ర్కెట్ మాజీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల గణేష్ గౌడ్, బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాదె చంద్రయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కంసాని రాజిరెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ మాచర్ల రఘురాములు, గాదె పురుషోత్తం, గాదె సుధాకర్, జనార్దన్ రెడ్డి, గుండె రంజిత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ పార్లమెంటు ఎన్నికల ఇంచార్జీగా చిరంజీవి



స్టేషన్‌ఘనపూర్ : ఏపీ, ఆత్మకూర్ నియోజకవర్గ పార్లమెంటు ఎన్నికల ఇంచార్జీగా స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ చేపూరి చిరంజీవి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ కేంద్రంలో సోమవారం మాట్లాడుతూ పార్టీ గెలుపుకు పాటుపడతానని అన్నారు. తనకు అవకాశం కల్పించినందుకు ఏఐసీసీ, టీపీసీసీ అధినాయకులకు, సీఎం రేవంత్ రెడ్డికి, ఎస్సీ సెల్ చైర్మన్ ప్రీతం, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిరకు కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ మనుగడ దేశానికే ముప్పు : ఎమ్మెల్యే

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

బీజేపీ కుల, మత వ్యవస్థను ప్రోత్సహిస్తూ రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తుందని, బీజేపితో దేశ ప్రజలకు తీవ్ర ముప్పుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలో చిల్పూర్, ఘనపూర్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి అధ్యక్షతన జరుగగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర, వరంగల్ లోక్‌సభ ఎంపీ అభ్యర్థి కావ్యతో కలిసి పాల్గొని మాట్లాడారు. బీజేపీ మతతత్వ విధానాలను ప్రజలందరూ గమనించాలని, కాషాయం పార్టీ తన దూకుడుని పెంచి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పేద వర్గాలను అణచివేసే కుట్ర చేస్తున్నదని, భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, కాపాడుకోవాల్సిన బాధ్యత మనదని, లేదంటే ఆగమైపోతామని, సబ్బండ వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్య వాదులంతా తీవ్రంగా ప్రతిఘటించాల్సిన అవసరమున్నదని అన్నారు. ప్రజాస్వామ్యం రాజ్యాంగ వ్యవస్థలు పాలకుల చేతుల్లో బందీలుగా మారి, పాలకుల గుప్పిట్లో పెట్టుకుని అప్రజాస్వామిక పద్ధతుల్ని అవలంభిస్తూ, ప్రజలకు అన్యాయం చేస్తుందని అన్నారు. కాస్తంత రిజర్వేషన్ ఉన్నందునే ఈ స్థాయికి రాగలిగామని అన్నారు. ఈ రిజర్వేషన్లు లేకపోతే ఎలాగా ఉండేవో ఒక్కసారి ఆలోచించుకోవాలని అన్నారు. నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, కాంగ్రెస్‌లోకి మేం వచ్చాం..ఇంచార్జీ ఇందిర సోదరితో సమానమని, ఏలాంటి తారతమ్యాలు లేకుండా కావ్య గెలుపు కోసం కష్టపడాలని, కష్టపడ్డ వారికి తగు ప్రాధాన్యత ఉంటుందన్నారు. సింగపురం ఇందిర మాట్లాడుతూ కడియం శ్రీహరి సీఎం రేవంత్ రెడ్డికి తన సోదరిగా తనను భావించి, తగు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం కోరడం.. సంతోషం కలిగించిందన్నారు. పాత, కొత్త అనే తేడా లేకుండా తనను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కష్టపడిన నాయకులకు, మీతో వచ్చిన వారికంటే ముందుగా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఎంపీ అభ్యర్థి కడియం కావ్య మాట్లాడుతూ నియోజక వర్గం కడియం శ్రీహరికి రాజకీయ మనుగడను ఇచ్చిందని, తనకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, ఎంపీపీ కందుల రేఖా గట్టయ్య, బొమ్మిశెట్టి సరిత బాలరాజు, పొట్లపల్లి శ్రీధర్ రావు, జగన్మోహన్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, మామిడాల లింగారెడ్డి, చిల్పూర్ మండలాధ్యక్షుడు గడ్డమీది సురేష్, బూర్ల శంకర్, మంచాల ఎల్లయ్య, కేశిరెడ్డి లక్ష్మారెడ్డి, కత్తుల కట్టయ్య పాల్గొన్నారు.

ఆర్ఎంపీలు హద్దుల్లో ఉండాలి

స్థాయికి మించి వైద్యం చేయరాదు



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలోని పట్టణ, గ్రామాల్లో ప్రథమ చికిత్స వైద్యం అందించే వారు స్థాయికి మించి వైద్యం చేయ రాదని హద్దుల్లో ఉండాలని ప్రభుత్వ నిబంధనలు పాటించాలని డిఎం అండ్ హెచ్ఓ కళావతి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఆర్ఎంపీలపై అనేక ఆరోపణలు వస్తున్నాయని, వైద్యం వలన అనేక మంది రోగులు అనారోగ్యం పాలై మృతి చెందినట్లుగా ఆరోపణలు చేయబడుతున్నాయని తెలిపారు. వైద్యం చేయు వ్యక్తులు తమ పేరు ముందు డాక్టర్ అని వాసుకొనకూడదని, ప్రథమ చికిత్స కేంద్రము అనిమాత్రమే ప్రదర్శించాలని, రోగులకు ఎటువంటి వైద్య మందుల చిట్టీని (ప్రిస్క్రిప్షన్ స్లిప్) వాడకూడదని, ప్రథమ చికిత్స చేయువారు వారు రోగులకు స్వంత సెలైన్ బాటిల్స్ఎక్కించుట, బెడ్స్ నిర్వహణ చేయరాదని, అనవసరమైన వైద్యం కొరకు ఉన్నత కేంద్రాలకు సిఫార్స్ చేయుటగాని, బలవంతంగా పంపించుటగాని చేయరాదని సూచించారు.

పీహెచ్సీకి ఉపకరణాలు అందజేత

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని తీగలలేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అదే గ్రామంలో ఉన్న మేడి వేస్ట్ గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్ వారు పది లక్షల విలువ గల పలు పకరణాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాంబాబుకు సోమ వారం అంద జేశారు. మిడ్ వెస్ట్ గ్రానైట్ ప్రైవేటు లిమిటెడ్ మైన్స్ మేనేజర్ వినయెెందర్ రెడ్డి, అకౌంట్స్ మేనేజర్ మల్లయ్య, హెచ్ఆర్ డిపార్ట్మెంట్ రామకృష్ణ లు కలిసి అందజేశారు. పీహెచ్సీ పరిధిలో 20-20 అడుగుల విస్తీర్ణం గల మీటింగ్ హాల్, ఆరో ప్లాంట్, బ్లూ స్టార్ ఏసీలు రెండు, నాలుగు బీరువాలు, ఈసీజీ మిషన్, డెస్క్ టాప్, లాప్ టాప్, టాబ్ అండ్ ప్రింటర్, 4టేబుల్స్, సెటాస్కోప్, ఇన్వర్టర్,సర్జికల్ పరికరాలు మొత్తం దాదాపుగా 10లక్షలు వరకు విలువగల ఉపకరణాలను అందజేశారు. కార్యక్రమంలో యునాని డాక్టర్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ అభివృద్ధి కోసం అనేక మార్పులు

తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి

నవతెలంగాణ-దంతాలపల్లి

ఆర్టీసీ అభివృద్ధి కోసం ఎన్నో మార్పులు చేర్పులు చేసి, ప్రతిష్టాత్మకంగా ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కార్గో సేవలను సామాన్య మధ్యతరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి అన్నారు. దంతాలపల్లి మండల కేంద్రంలో నీ తహసిల్దార్ కార్యాలయం ఎదుట కార్గో సెంటర్‌ను సోమవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం తక్కువ ఖర్చుతో తమ తమ వస్తువులను చేరవేసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం కార్గో సెంటర్లను ప్రోత్సహించి ఆర్టీసీ ద్వారా సేవలు అందిస్తున్నామన్నారు. సీతారాములవారి కళ్యాణ అక్షింతలు కార్గో ద్వారా పొందవచ్చునని సూచించారు. ఈ సెంటర్ ఏజెంటుగా నరేష్, కాంట్రాక్ట్ నెంబర్ 9491999097తో సేవలందిస్తారని తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 6 వరకు కార్గో సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జి రజిత, కార్గో ఇన్చార్జి చైతన్యకుమార్, ఎంపీటీసీ నెమ్మది యాకయ్య, సామాజిక కార్యకర్త సేను రాజేష్, మార్త శ్రీనివాస్ ,పాల్గొన్నారు.



వనం విడిచి జనంలోకి వస్తున్న వన్యప్రాణులు

భయాందోళనలో గ్రామస్తులు

నవతెలంగాణ-గంగారం

మండలం పెద్ద ఎల్లాపురం, మర్రిగూడెం గ్రామాల సమీపంలో వన్యప్రాణులైన అడవి దున్నలు ఒక్కసారిగా హల్చల్ చేశాయి. వేసవి తాపానికి తట్టుకోలేక గ్రామాల వైపు పరిగెత్తాయి. అది గమనించిన రైతులు అప్రమత్తమై సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లారు. పంట పొలాల వద్ద కాపలా ఉన్న రైతులు పెద్ద పెద్ద శబ్దాలు చేయడంతో పక్కనే ఉన్న పెద్దగుట్ట అడవిలోకి అడవి దున్నలు వెళ్లిపోయాయి. దీంతో గ్రామస్తులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. అనుకోని సమయంలో అడవి దున్నలు మళ్ళీ వస్తే ప్రమాదం తప్పదని రైతులు, గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఏదేమైనప్పటికీ అటవీ శాఖ అధికారులు స్పందించి వన్యప్రాణులు గ్రామాల్లోకి వెళ్లకుండా ఇప్పటికే నిర్మించిన సోలార్ పంపుసెట్ల వద్ద ఎంపిక చేసిన ప్రదేశాలలో వన్యప్రానులకు నీటి వసతి కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



ఎస్సై ఆధ్వర్యంలో ఎక్సైజ్ దాడులు

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని పత్యాతండాలో సోమవారం స్థానిక ఎస్సై మౌలానా ఆధ్వర్యంలో ఎక్సైజ్ దాడులు నిర్వహించి ఒకరి పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. పత్యతండాలో ఎక్సైజ్ తనిఖీలు చేసి 200 లీటర్ల బెల్లం పానకం, 10 లీటర్ల నాటుసారా స్వాధీన పరచుకుని ఇస్లావత్ భాస్కర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది రమేష్ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-పెద్దవంగర

వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినంద నీయమని చిన్న వంగర పంచాయతీ కార్య దర్శి గీతా అన్నారు. జన వికాస ఆధ్వర్యంలో, బొమ్మెర నగేష్ తన తల్లి జ్ఞాపకార్థం గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె సెంటర్ మేనేజర్ రమణా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన దాతలు చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాల వికాస కో-ఆర్డినేటర్ సరిత, పోస్ట్ మాస్టర్ మౌనిక, పాల్గొన్నారు.

బలరాం నాయక్ గెలుపు పక్కా

కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి ధరావత్ మోహన్

నవతెలంగాణ-చిన్నగూడూరు

మహబూబాబాద్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ చిన్న గూడూరు మండల కోశాధికారి ధరావత్ మోహన్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చెందలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ సుమారు లక్ష పైచిలుకు ఓట్ల భారీ మెజార్టీతో గెలుస్తారని, మహబూబాబాద్ పార్లమెంటులో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-గూడూరు



మండల కేంద్రానికి చెందిన బొంత వెంకటేష్ (35) ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోగా వారి కుటుంబాన్ని మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, సోమవారం మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ నుకాల సురేందర్, టౌన్ అధ్యక్షులు చిదురు వెంకన్న, మండల నాయకులు కటార్ సింగ్, కో ఆప్షన్ సభ్యులు రహీం, దేవేంద్ర చారి, కలసాని వేణు మాధవ్ రెడ్డిఎదునూరి వెంకన్న, బోడ ఎల్లయ్య, అశోక్, శ్రీనివాస్, అహ్మద్ పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని చిత్తుగా ఓడించాలి

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య



నవతెలంగాణ-మహబూబాబాద్

పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య పిలుపు నిచ్చారు.

సోమవారం పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించే విధానంపై సమావేశం నిర్వహించారు. మహబూబాబాద్ పార్టీ కార్యాలయంలో సూర్నపు సోమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాగయ్య మాట్లాడారు. బీజేపీ మళ్ళీ మూడోసారి అధికారంలోకి వస్తే మోడీ ప్రభుత్వం దేశంను తిరోగమనం వైపు తీసుకు పోయేందుకు ప్రణాళికలు రూపొందించిందని అన్నారు. మోడీ ఒక పక్క 370 స్థానాలు వస్తాయని మాట్లాడుతూ మరోవైపు మోడీకి వనుకు పుడుతుందని, ఈ క్రమంలోనే అకౌంట్‌లను సీజ్ చేయడం, ఈడీ, సిబిఐ లాంటి సంస్థలతో దాడులు చేయించి లొంగలీసుని బీజేపీలో చేర్చుకుంటున్నారని అన్నారు. బీజేపీ మళ్ళీ గెలిస్తే భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉందని, మనువాద సిద్ధాంతంను ముందుకు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తుందని, బీజేపీ అధికారంలోకి వస్తే ఇక ముస్లిం, క్రిస్టి యన్‌లకు రక్షణ ఉండదని, ఈ దేశంలో ఉండాలంటే హిందూవుగా మారితేనే ఉండాలని లేదా దేశం వదిలి వెళ్లాలని చట్టం తెస్తారని అన్నారు. సీపీఎం ప్రతి కార్యకర్త బీజేపీని ఓడించుటకు ప్రజలను చైతన్యం చేయాలని, బీజేపీ ఓటమికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, అలవాల వీరయ్య, బానోత్ సీతారాం, సమ్మెట రాజమౌళి, డి.రామ్మూర్తి, కే.మహేష్ పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్షలను సజావుగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ అద్విత్ కుమార్ సింగ్



నవతెలంగాణ-మహబూబాబాద్

టిఎస్‌పిఎస్‌సి ద్వారా జూన్‌లో నిర్వహించే గ్రూప్-1 పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, సంబంధిత అధికారులతో కలిసి టి.ఎస్.పి.ఎస్.సి గ్రూప్-1 పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా గ్రూప్-1 పరీక్షలకు ఏర్పాట్లను చేపట్టాలని అన్ని మౌలిక సదుపాయాలను కలిగి ఉన్న ప్రామాణిక పరీక్షా కేంద్రాలను గుర్తించాలని, అధికారులు ప్రతీ సెంటర్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఫ్లయింగ్ స్క్వాడ్ తహశీల్దార్ లేదా సమాన క్యాడర్‌గా సీనియర్ జిల్లా అధికారులను డిపార్ట్‌మెంటల్ అధికారులుగా నియమించేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రతి ప్రాంతీయ కేంద్రానికి స్ట్రాంగ్ రూమ్‌ల నిర్వహణ, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ ఉత్తర్వుల జారీ, పరీక్ష రోజున 3 కిమీల పరిధిలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్‌లను మూసివేసేందుకు చర్యలు, హాల్‌లోకి ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లను తీసుకెళ్లకుండా నిరోధించడానికి పోలీసు శాఖ వారు పటిష్ట బందోబస్తు, ఆర్టీసీ పరీక్షా సెంటర్లకు తగిన రవాణా ఏర్పాట్లను చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఒలు అలివేలు, నరసింహారావు, సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, ఇంటర్మీడియేట్ అధికారి సత్యనారాయణ, ఆర్టీసి డిపో మేనేజర్ శివప్రసాద్, డిఈఓ రామారావు, డిఎంహెచ్ఓ కళావతి బాయి, ఎంఆర్ఓలు, పోస్టల్, ఎలక్ట్రిసిటీ అధికారులు, పరీక్షల విభాగం సూపరింటెండెంట్ భద్రకాళీ, అనురాద, భరత్ తదితరులు పాల్గొన్నారు.

కారాగార విస్తరణకు నివేదిక రూపొందించాలి

జిల్లా జడ్జి చంద్రశేఖర ప్రసాద్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా జైలు విస్తరణకు వనరుల సమకూర్చునకు నివేదిక రూపొందించాలని జిల్లా జడ్జి చంద్రశేఖర ప్రసాద్ అధికారులు ఆదేశించారు . సోమవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ అధ్యక్షతన, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ చెన్నయ్య, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సురేష్ తో పాటు న్యాయ సేవాధికార సంస్థ కన్వీనర్ సీనియర్ మహిళా న్యాయమూర్తి, జైల్ సూపరింటెండెంట్, మహిళా జైల్ సూపరింటెండెంట్ మొదలైనవారు సభ్యులుగా ఉన్న జిల్లా స్థాయి కమిటీ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న కారాగార విస్తరణ గురించి, రాబోయే 50 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకొని జైలు విస్తరణ గురించి కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ సుప్రీంకోర్టు వారి ఆదేశానుసారం జైలు మాన్యువల్ ప్రకారం రాబోయే 50 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత మహబూబాబాద్ జైలును విస్తరించడం, కొత్తవాటిని ఏర్పాటు చేయడం, అవసరమైన స్థల సేకరణ, ఇతర వనరుల సేకరణ గురించి తెలుసుకొనుటకు ఇప్పటికే స్థాపించబడిన ఇతర జిల్లా జైళ్లను పరిశీలించి తదుపరి సమావేశం ఏర్పాటు చేసేలోగా నివేదికను అందజేయాల్సిందిగా మహబూబాబాద్ సబ్-జైల్ సూపరింటెండెంట్ మల్లెల శ్రీనివాస్‌కు సూచించారు.

అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

బిఆర్టీయు జిల్లా కార్యదర్శి మంగమ్మ సీఐటీయూలో చేరిక



నవతెలంగాణ-గూడూరు

బీఆర్టీయు జిల్లా కార్యదర్శి జక్కుల మంగమ్మతో పాటు గూడూరు సెక్టార్‌లోని 50మంది అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సోమవారం సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి ధార స్నేహబిందు, ప్రాజెక్టు అధ్యక్షులు తిరుపతమ్మ సమక్షంలో సోమవారం సిఐటియులో చేరినారు. ఈ సందర్భంగా కుంట ఉపేందర్ మాట్లాడుతూ అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టం చేకూర్చేలా జారీ చేసిన సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవాలని ఆందోళన చేస్తున్న సమయంలో ముఖ్యమైన నాయకులు సంఘంలో చేరడం అభినందనీయమని అన్నారు. అనంతరం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని కోరుతూ గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం సెప్టెంబర్‌లో రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద టీచర్లకు లక్ష రూపాయలు, ఆయాలకు 50,000 చెల్లిస్తామని జారీ చేసిన జీవోకు వ్యతిరేకిస్తూ 24 రోజులపాటు సమ్మె నిర్వహించిన ఫలితంగా అప్పటి ప్రభుత్వం అంగన్వాడితో చర్చలు జరిపి టీచర్లకు రెండు లక్షలు, ఆయాలకు లక్ష రూపాయలు చెల్లిస్తామని అంగీకరించిందని తెలిపారు. నేటి ప్రభుత్వం గత జిఓ ఆధారంగా సర్క్యులర్ జారీ చేయటం సరైంది కాదని తక్షణమే ఇచ్చిన సర్క్యులర్‌ను ఉపసహరించుకోవాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలకే వీఆర్ఎస్ తీసుకునే విధంగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు మంజుల, స్వరూపరాణి, మంగ, ఉమ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి వేడుకల కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-తొర్రూరు

శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని శ్రీ సీతారామ కళ్యాణ వేడుక మహోత్సవాన్ని ఘనంగా నిర్వాహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు స్థానిక స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ తెలిపారు. ఈ కల్యాణ వేడుకలకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ లు ముఖ్య అతిధులుగా హాజరైవుతారన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సురేష్, కమిటీ బాధ్యులు సోమవారం ఉదయం ఉదయం ఎనిమిది గంటలనుండి నుండి పూజలు నిర్వహించారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. భక్తులు స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాలుపంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి బోనగిరి శంకర్, కోశాధికారి చిదురాల శ్రీనివాస్, కిరాణా సంఘం అధ్యక్షులు వెంపటి రమేష్, ప్రధాన కార్యదర్శి వనమాల సురేష్, కోశాధికారి వనమాల ప్రకాష్, సలహా కమిటీ సభ్యులు తాటికొండ సదాశివరావు, ఉప్పల నాగేశ్వరరావు, నూనె మోహన్ రావు, తోట శ్రీనివాస్, మచ్చ లక్ష్మయ్య, రేగురి వెంకన్న, చలువాది సత్యనారాయణ, చక్రపాణి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



నర్సరీ,చలివేంద్రాల సందర్శన

నవతెలంగాణ-చిన్నగూడూర్

చిన్నగూడూరు, జయ్యారం, మన్నెగూడెం గ్రామాల్లోని నర్సరీలు చలివేంద్రాలను మండల ప్రత్యేక అధికారి వరలక్ష్మి, ఎంపీడీవో రామారావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పటు చేసిన చలివేంద్రాల నిర్వహణ లోపం లేకుండా పంచాయతీ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను గ్రామస్థాయి అధికారులు పరిరక్షణ చేపడుతూ మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ యాకయ్య ఉన్నారు.

స్టాఫ్ నర్స్‌కి మెమో

నవతెలంగాణ-దంతాలపల్లి

ఇటీవలే సెలైన్లో నాచు అనే కథనానికి స్పందించిన జిల్లా అధికారులు సోమవారం విచారణ చేపట్టి సెలైన్ ఆర్ఎల్ బాటిల్ బ్యాచ్ నెంబర్ 4105 సీరియల్ నెంబర్‌ను నెల్లికుదురు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో లభ్యమైనట్లు విచారణలో తేలినట్లు తెలిపారు. దంతాలపల్లి స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్‌నర్స్ విధులు సక్రమంగా నిర్వర్తించకపోవడంతో జిల్లా వైద్యాధికారి కళావతి బాయ్ ఆదేశాల మేరకు స్టాఫ్‌నర్స్ కవితకు మెమో జారీ చేసినట్లు మండల వైద్యాధికారి చైతన్య తెలిపారు.



అడ్డగోలుగా చెట్ల నరికివేత..?

విద్యుత్ అధికారులపై మండిపడుతున్న గ్రామస్తులు

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని ఉల్లేపల్లి గ్రామ శివారులో వేపుగా ఎదిగిన చెట్లను నరికిన సంఘటన ఆదివారం వెలుగు చూసింది. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం హరితహారంలో కార్యక్రమంలో భాగంగా లక్షలు వెచ్చించి మొక్కలు నాటడం జరిగింది. రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు ఏపుగా పెరిగి వాహనదారులకు, గ్రామ ప్రజలకు, పక్కన ఉన్న రైతులకు ఆహ్లాద భరిత వాతావరణం పంచుతున్నా పరిస్థితి నెలకొంది. అయితే విద్యుత్ తీగలకు అడ్డొస్తున్నాయని నేపంతో విద్యుత్ అధికారుల అవగాహన రాహిత్యం వల్ల పర్యావరణ సమతుల్యత ప్రమాదంలో పడుతోంది. విద్యుత్ తీగలు పైన ఉన్నాయన్న నెపంతో కొమ్మలు కొట్టకుండా ఏకంగా చెట్లనే నరికేశారు. విద్యుత్ అధికారుల తీరుపై అటు గ్రామస్తులు, ఇటు పర్యావరణ ప్రేమికులు మండి పడుతున్నారు. విద్యుత్ తీగలకు అంటుకునే ప్రమాదం ఉంటే కొమ్మలు తొలగించాలి కాని ఏపుగా పెరిగి నీడనిస్తున్న చెట్లను వేసవిలో నరికి వేయడం సరైన పద్ధతి కాదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పదుల సంఖ్యలో చెట్లను నరికివేయటంపై ఆ గ్రామ మాజీ సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్ కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి ఈ చెట్లను నరికిన సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



పూర్వ ప్రాథమిక విద్యా దినోత్సవం

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని గూడూరు-2 అంగన్వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యా దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి హాజరై మాట్లాడారు. అంగన్వాడిల్లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసిన వారికి అసైన్మెంట్ కార్డులను అందజేశారు. పుట్టినప్పటి నుండి ఐదు సంవత్సరాల వరకు అంగన్వాడి కేంద్రంలో విద్యాబుద్ధులు నేర్పే గొప్ప సదవకాశం అంగన్వాడీ టీచర్‌కు ఉంటుందన్నారు. పిల్లల పట్ల ప్రేమ అనురాగం ఆప్యాయత పెద్దలపై శ్రద్ధ గౌరవం చూపే విధంగా విద్యాబుద్ధులు నేర్పే ప్రథమ గురువు ఒక అంగన్వాడి టీచర్ కాబట్టి బాల్యంలో అంగన్వాడీ కేంద్రంలో ఐదు సంవత్సరాలు పూర్తి చేసిన విద్యార్థులు విద్యను అభ్యాసించడానికి అర్హులుగా అంగన్వాడి కేంద్రంలో ఓనమాలు నేర్చుకుంటారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కే.ఉమా, సహాయకురాలు ఏ.వినోద గర్భిణీలు, బాలింతలు అంగన్వాడి విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు రైతుల ఎదురుచూపులు

అదును చూసి దళారుల రంగ ప్రవేశం

నవతెలంగాణ-దంతాలపల్లి

ధాన్యం చేతికి రావడంతో కొనుగోలు కేంద్రాల కోసం రైతులకు ఎదురుచూపులు తప్పడం లేదు. ధాన్యం కోతలు పూర్తి చేసుకుని రాసులుగా పోగుసేసి కొనుగోలు కేంద్రాల కోసం పది గాపులు కాస్తున్నారు. కేంద్రాలు ప్రారంభించకపోవడంతో ఎక్కడ అకాల వర్షాలు కురిస్తే తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొంటామని ప్రభుత్వం పలుమార్లు ప్రకటించింది. కానీ నేటికీ ఎక్కడ కూడా కొనుగోలు కేంద్రాలను తూతూ మంత్రంగానే ప్రారంభించి, కొన్ని గ్రామాలలో ప్రారంభించనే లేదు. దీంతో రైతులు చేతికొచ్చిన వరి పంటను కోసి ఆరబెడుతున్నారు. ప్రభుత్వం దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో దిక్కులేని పరిస్థితుల్లో రైతులు దళారులకు విక్రయించి నష్టపోతున్నారు. అధికారులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెబుతున్నారే కానీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేకపోవడంతో తాము దళారులను ఆశ్రయించి నష్టపోతున్నామని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి సొసైటీల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని రైతుల కోరుతున్నారు.

తూతూ మంత్రంగానే కొనుగోలు కేంద్రాలు...

మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు ఎండ తీవ్రతకు టెంట్లు, కుర్చీలు, త్రాగునీరు, శానిటైజర్లు తదితర మౌలిక సదుపాయాలు ఆదిలోనే కనబడకపోవడంతో రైతులు బయందోళనకు గురవుతున్నారు. అధికారులు మాత్రం మాకేమి భయం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కనీసం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి రైతులకు పత్రికా విలేకరులకు సమాచారం లేకుండానే తూతూ మంత్రంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి పేరుకు ప్రారంభం చేశామని చేతులు దులుపుకుంటున్నారు. ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలలో ఒక గింజ కూడా కాంటా జరగలేదు. వ్యవసాయ అధికారులను ప్రశ్నిస్తే మాకు ఏమీ తెలియదు అంతా పిఏసిఎస్ వారిదే నడుస్తుంది వాళ్లనే అడగండి అని వ్యవహరిస్తున్నారు. రైతులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక అయోమయంలో పడుతూ ప్రైవేట్ దళారులకు వరి ధాన్యాన్ని అమ్ముకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత పైఅధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని మండల రైతులు కోరుతున్నారు.

నేడు జిల్లా కేంద్రంలో సన్నాహక సమావేశం

విజయవంతం చేయాలి : భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

నేడు జిల్లా కేంద్రంలో నిర్వహించతలపెట్టిన వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... నేడు ఉదయం 10గంటలకు జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్ ఏ. ఎస్. ఆర్ గార్డెన్ లో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశానికి దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖతోపాటు, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, జాతీయ, రాష్ట్ర నేతలు కూడా హాజరవుతున్నారని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రతీ మండలం, గ్రామం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

హెడ్ కానిస్టేబుల్ సస్పెండ్

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఓ రాజకీయ పార్టీ నేత డ్యాన్స్ చేసిన ఘటనపై జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే విచారణ చేపట్టారు. పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జిగా ఉండి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన హెడ్ కానిస్టేబుల్ సోయం శ్రీనివాస్‌ను సస్పెండ్ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే మహాదేవ్‌పూర్ ఎస్‌హెచ్‌ఓ ప్రసాద్‌ను మహదేవపూర్ పీఎస్ నుంచి వీఆర్(వెకెన్సీ రిజర్వు)కు బదిలీ చేశారు. ప్రజల కోసం పనిచేయాల్సిన పోలీసులు తప్పు చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అలసత్వం వహించొద్దని అన్నారు. ప్రజల్లో పోలీసు శాఖపై ప్రతిష్ఠ పెంచే విధంగా పనితీరు ఉండాలని అన్నారు. సీఐ రాజేశ్వరరావును విచారించి నివేదిక ఇచ్చామని, స్థానికంగా ఎస్సై లేడని తెలిపారు.

ఏజెన్సీలో టెన్షన్... టెన్షన్

- వరస ఎన్కౌంటర్ల నేపథ్యంలో ఐదు రాష్ట్రాల బంద్‌కు మావోయిస్టుల పిలుపు
- అడవుల్లో జల్లెడ పడుతున్న పోలీసులు

రాష్ట్ర సరిహద్దుల్లో హైఅలర్ట్

నవతెలంగాణ-వెంకటాపురం

ఇటీవల భారీ ఎన్కౌంటర్లకు నిరసనగా మావోయిస్టులు ఛతీస్‌ఘడ్, ఒరిస్సా, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్ర ఐదు రాష్ట్రాల బంద్‌కు మావోయిస్టులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. దీంతో పోలీసులు పూర్తి అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. చత్తీస్గడ్, తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు రాష్ట్రాల్లో నెలరోజుల వ్యవధిలో వరస ఎన్కౌంటర్లు చోటుచేసుకుంటున్నాయి. ఈ ఎన్కౌంటర్లలో భారీ స్థాయిలో మావోయిస్టులు హతమయ్యారు. మహారాష్ట్రలోని గచ్చిరోలి జిల్లాలో మార్చి 18న సెంట్రల్ రిజర్వ్ పోలీసులకు మావోయిస్టులకు ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి.గచ్చి రోలి



జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో తెలంగాణకు చెందిన నలుగురు మావోయిస్టు అగ్రనేతలు హతమయ్యారు. ఛత్తీస్‌ఘడ్, బీజాపూర్ జిల్లా దండకారణ్యంలో మార్చి 27న భారీ ఎన్కౌంటర్ జరగగా ఇద్దరు మహిళతో పాటు మొత్తం ఆరుగురు మావోయిస్టులు మరణించారు. ఏప్రిల్ 2న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో బారి ఎన్కౌంటర్ చోటుచేసుకుంది. కోర్చోలి ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరగగా 13మంది మావోయిస్టులు మతిచెందారు. ఏప్రిల్ 6న తెలంగాణ-ఛత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో తెల్లవారుజామున ములుగు జిల్లా వెంకటాపురం అటవీ ప్రాంతంలోని కర్రెగుట్ట వద్ద మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మత్యువాత పడ్డారు. ఈ కాల్పుల్లో సంతోష్ అలియాస్ సాగర్ అలియాస్ శ్రీధర్, మణిరం లక్ష్మణ్,, అమరులయ్యారు. 20 రోజుల వ్యవధిల్లోనే వేరువేరు చోట్ల జరిగిన ఎన్కౌంటర్లో భద్రతా దళాలదే పైచేయి సాధించింది మొత్తం 26 మంది మావోయిస్టులకు పైగా మతి చెందారు. ఎన్కౌంటర్లకు నిరసనగా బందుకు మావోయిస్టులు పిలుపు నిస్తూ మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరుతో లేఖను విడుదల చేసి ప్రజల మద్దతు కోరారు. దీంతో ఏజెన్సీలో పోలీసులు అలర్ట్ ప్రకటించారు. ఛత్తీస్‌ఘడ్-తెలంగాణ సరిహద్దు ప్రాంతాలైన ములుగు, జయశంకర్, భూపాలపల్లి జిల్లాలో వెంకటాపురం, వాజేడు, కాళేశ్వరం, మహాదేవపూర్ తోపాటు భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో పోలీసులు అప్రమత్తమయ్యారు. ములుగు జిల్లాలోని అత్యంత సమస్యాత్మక ప్రాంతమైన వెంకటాపురం సర్కిల్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ ఆదేశాల మేరకు వెంకటాపురం, పేరూరు, వాజేడు ఎస్సైలు ఆర్ అశోక్,



రమేష్, వెంకటేశ్వర్లు అప్రమత్తమయ్యారు. హైదరాబాద్-ఛత్తీస్‌ఘడ్ జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాలకు సంబంధించిన కాగితాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ప్రయాణం చేస్తున్న వారి నుండి ఆధార్ కార్డులను అడిగి తెలుసుకుంటున్నారు. అడవుల్లో ప్రత్యేక బలగాలు జల్లెడబడుతున్నాయి. బంద్ నేపథ్యంలో మావోయిస్టులు ఏదైనా దుశ్చర్యకు పాల్పడే అవకాశం ఉందని భావించిన పోలీసులు ఆయా మండలాల్లో జరుగుతున్న అభివద్ధి పనులకు సంబంధించిన వాహనాలను సంబంధిత పోలీస్ స్టేషనులకు తరలిస్తున్నారు. భద్రాచలం, వెంకటాపురం, పేరూరు సర్వీసులను రద్దు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. టార్గెట్లను అప్రమత్తం చేశారు. కాగా బంద్ నేపథ్యంలో కొన్ని వ్యాపార సంస్థలు బంద్ పాటించగా భద్రాచలం, వెంకటాపురం, వరంగల్ బస్సులు యధావిధిగా నడిచాయి.

జిల్లాలో నూతన కారాగారం ఏర్పాటుకు జిల్లాస్థాయి కమిటీ సమావేశం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూర్య చంద్రకళ



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలో నూతన కారాగారం(జైలు) ఏర్పాటుకు జిల్లాస్థాయి కమిటీ సమావేశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఎస్వీపీ సూర్య చంద్రకళ అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. నూతన జిల్లా కారాగారం రాబోయే 50 సంవత్సరాల అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని మోడల్ ప్రిజన్ మాన్యువల్ ప్రకారం కావాల్సిన సౌకర్యాల గురించి కమిటీ సభ్యులు చర్చించి నివేదికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాస్థాయి కమిటీ సభ్యులు ఎస్పీ డాక్టర్ శబరిశ్, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి టీ మాధవి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి రామ్మోహన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ ప్రసాద్, కేఎస్ఎస్ లక్ష్మి, నర్సంపేట ఉమెన్ సబ్ జైలు సూపరింటెండెంట్ శృతి, డిఎస్పి(డిసిఆర్బి) ఏ రాములు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా.. పశువుల తరలింపు

ఇద్దరు అరెస్ట్



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా పశువులను తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపారు. సోమవారం ఉదయం జాతీయ రహదారిపై పోలిస్ సిబ్బందితో సోదాలు చేస్తుండగా అశోక్ లేలాండ్ వాహనంలో నాలుగు ఎద్దులు, రెండు లేగా దూడలు తరలిస్తున్నారు. డ్రైవర్ కరీముల్లా వాహన యజమాని మండవ నరేష్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. వారి వద్ద ఎలాంటి అనుమతులు లేకపోవడంతో వాహనాన్ని సీజ్ చేసి పశువులను రాంపూర్ గోషాలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

కార్యకర్తలు శ్రమించి పని చేయాలి



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న ఎంపీ బలరాం నాయక్ ను గెలిపించేందుకు కార్యకర్తలు శ్రమించి పని చేయాలని ఎన్నికల ఇన్‌చార్జి, పార్టీ జిల్లా నాయకులు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల ఇన్‌చార్జీలుగా ఎన్నికైన పార్టీ జిల్లా నాయకులు అయూబ్ ఖాన్, గుడ్ల దేవేందర్, గుమ్మడి సోమయ్యను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి ప్రతీ కార్యకర్త కష్టపడి 5000 మెజార్టీతో బలరాం నాయక్‌ను గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, మండల ఉపాధ్యక్షుడు రియాజ్ జిల్లా పార్టీ అధ్యక్షులు ఖలీల్ ఖాన్, నాయకులు నర్సింగరావు వావిలాల చిన్న ఎల్లయ్య, ఎండీ సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభం

నవతెలంగాణ-భూపాలపల్లి

పోలిస్ సిబ్బంది, వారి కుటుంబాలకు సురక్షిత మంచినీరు అందించడానికి జిల్లా పోలిస్ కార్యాలయంలో సోమవారం ఎస్పీ కిరణ్ ఖరే ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ... పోలిస్ సిబ్బంది సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని, పోలీసు అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో రాణించి ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, సిఐ నరేష్ కుమార్, డిపిఓ ఏఓ ఫర్హానా, సూపరింటెండెంట్ సోఫియా సుల్తానా, రిజర్వు ఇన్స్పెక్టర్లు కిరణ్, రత్నం, ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 22 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరి ష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు తలెత్తొద్దు

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండుతున్న ఎండల నేపథ్యంలో పల్లెల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని మండలంలోని ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు భూపాలపల్లి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం మండలంలోని వల్లెంకుంట గ్రామాన్ని ఎంపీఓ విక్రమ్‌కుమార్‌తో కలిసి ఆయన సందర్శించారు. తాగునీటి సమస్యలు రాకుండా, ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించాలని అన్నారు. మంచినీటి సరఫరాపై తెలంగాణ ప్రభుత్వం సూచించిన ఏడు రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఎటువంటి లోటుపాట్లు లేకుండా అందరికీ మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కేడీసీఎంఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. అనంతరం యువత, క్రీడాకారులతో మాట్లాడారు. వేసవిలో క్రీడాకారులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

మైలారంలో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం మైలారం గ్రామంలో సోమవారం తెలంగాణ వాలంటరీ బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ధర్మసమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి మహారాజ్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని రక్తదానం చేయడం వల్ల కులమత బేధాలు లేకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజలను కాపాడుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారిని కాపాడుకోవాలని కోరారు.

నీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



భూపాలపల్లి పట్టణంలో నీటి సమస్య ఉన్న వార్డుల్లో మున్సిపాలిటీ అధికారులతో కలిసి నీరు అందించడంలో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మున్సిపాలిటీ, సింగరేణి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలో తాగునీరు సమస్య అధికంగా ఉన్న కాలనీలను గుర్తించి గతంలో సింగరేణి పైప్ లైన్‌ల ద్వారా నీటి సరఫరా చేసినట్టుగా ఈ రెండు నెలలు కూడా తాగు నీరు అందించాలని అన్నారు. ఇందుకనుగుణంగా సింగరేణి అధికారులు అప్రమత్తంగా ఉండాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తితే పైప్ లైన్ ద్వారా గోదావరి నీరు అందించేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పట్టణంలోని కష్టకాలని, కారల్ మార్క్స్ కాలనిలలో నీటి కొరత ఉన్నందున సింగరేణి పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా అందించా లన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సింగరేణి జీఎం బళ్లారి శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ టి రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు



ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజ, డీఈఓ పాణినితో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పాఠశాలల అభివద్ధికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసి త్వరితంగా పనులు చేపట్టాన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వేసవి సెలవులు ముగిసి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం లోగా మౌలిక వసతులు కల్పన పూర్తి కావాలని అన్నారు. కమిటీల ఆధ్వర్యంలో రూ.25వేల లోపు చిన్న చిన్న పనులు, మరమ్మతులు, టాయిలెట్లు విద్యుత్ సరఫరాల ఇబ్బందులు, తదితరవి మే 10లోగా పూర్తి చేయాలన్నారు. రానున్న 15 రోజుల్లో ఎన్నికల పోలింగ్ కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో విద్యుత్, నీరు, టాయిలెట్ మొదలగు పనులన్నీ పూర్తి కావాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ప్రతి పాఠశాలను తనిఖీ చేసి పూర్తి సమాచారం అందించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు డీఆర్‌డీఓ శ్రీనివాసకుమార్, ఈడీ ఎస్‌సి కార్పొరేషన్ తుల రవి, డీడబ్ల్యూఓ స్వర్ణలత లేనినా, డీపీఓ స్వరూప, డీసీఓ సర్దార్ సింగ్, జిల్లా మత్యశాఖ అధికారి శ్రీపతి, తదితరులు పాల్గొన్నారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామంలో సోమవారం ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను డీఎల్పీఓ వీరభద్రయ్య, బొమ్మాపూర్ కార్యదర్శి రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది, రైతులు రంజిత్‌రెడ్డి, కష్టారెడ్డి, హమాలీ కూలీలు పాల్గొన్నారు.

కాళ్వేరం అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద సోమవారం ఎస్సై భవానిసేన్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. సరైన వాహన పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని సూచించారు.విధిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.



ప్రజలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలి : ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి

సమస్య ఏదైనా ప్రజలు నిర్భయంగా పిర్యాదు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాల యంలో జరిగిన ప్రజాదివాస్ కార్యక్రమంలో 11 మంది బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... చట్ట పరిధిలోని సమస్యలను పరిష్కరించడానికి పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రజలు సమస్యలపై ఫిర్యాదు చేయాలని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎస్పీ పేర్కొన్నారు.

పద్మశాలి సంఘం బస్వరాజుపల్లి గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బస్వరాజుపల్లి గ్రామ పద్మశాలి సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం గ్రామంలో జరిగిన పద్మశాలి సంఘం కార్యవర్గ సమావేశంలో అధ్యక్షుడిగా బూర లక్ష్మయ్య ,ఉపాధ్యక్షుడిగా దాసరి రాములు, ప్రధాన కార్యదర్శిగా తుమ్మ వేణు, కోశాధికారిగా దాసరి గోగులు, కార్య వర్గ సభ్యులుగా మార్త శ్రీను, గడ్డం రమేష్, బూర శ్రీధర్, గౌరవ అధ్యక్షుడిగా బూ ర యాదగిరి ఎన్నికయ్యారు.

సర్వాయిపేటలో కార్డన్ సెర్చ్

- 400 లీటర్ల బెల్లం పానకం, 21 లీటర్ల గుడుంబా స్వాధీనం
- పలువురిపై కేసు నమోదు : డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-మహదేవపూర్



పలిమెల మండల కేంద్రం లోని సర్వాయిపేట గ్రామంలో కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి మహదేవపూర్ సీఐ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. మండలంలో నిషేధిత గుడుంబా తయారీ, సరఫరా చేస్తున్న వారి ఇండ్లల్లో తనిఖీలు చేపట్టారు. 400 లీటర్ల బెల్లం పానకం, 21 లీటర్ల నిషేధిత గుడుంబా స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేశారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ... నిషేధిత గుడుంబా తయారు చేసినా, సరఫరా చేసినా నేరమని హెచ్చరించారు. వాహనదారులందరూ డ్రైవింగ్ లైసెన్స్, సంబంధిత వాహన పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సూచించారు. అనంతరం మహదేవపూర్ సీఐ రాజేశ్వరరావు మాట్లాడుతూ..... సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘఢ్‌కు నేర చరిత్ర కలిగిన వారు ఇక్కడ ఆశ్రయం పొందేందుకు వస్తే పోలీసులకు తెలియజేయాలని అన్నారు. గోదావరిలో విద్యార్థులు ఈతకు వెళ్ళకుండా తగు జాగ్రత్తలు చూసుకోవాలని సూచించారు. పలిమెల మండలం అడవీ ప్రాంతాలలో ఎన్నికల దృష్ట్యా కూంబింగ్ నిర్వహిస్తామని అన్నారు. అడవి జంతువుల కోసం తీగలు అమరిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇటీవల విద్యుత్ తీగలు అమర్చిన కాటారం కు చెందిన ముగ్గురిని రిమాండ్ పంపించినట్టు వెల్లడించారు. పలిమెల ఎస్సై జి తమాషా రెడ్డి, కానిస్టేబుల్స్ క్రాంతికుమార్ ,హమీద్, టీఎస్ఎస్పి సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ డిమాండ్ల ప్రస్తావనే లేని బీజేపీ ఎన్నికల ప్రణాళిక

నవతెలంగాణ-హనుమకొండ

రానున్న లోకసభ ఎన్నికల కోసం బీజేపీ ప్రకటించిన ఎన్నికల ప్రణాళికలో బీసీల డిమాండ్ల ప్రస్తావనే లేదని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. దేశవ్యాప్తంగా బీసీ కులగణన జరగాలని చట్టసభల్లో బీసీలకు జనాభాప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించా లని ఉద్యమాలు జరుగుతున్నా, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు శాసనసభలలో తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించినా ప్రధాని నరేంద్ర మోడీ పట్టించుకోవడం లేదని విమర్శించారు. అంతేకాకుండా తమ పార్టీ ఎన్నికల ప్రణాళికలో కూడా ఈ అంశాలు ప్రస్తావించలేదంటే బీసీల డిమాండ్ల పై ప్రభుత్వానికి ఉన్న వైఖరి ఏమిటో స్పష్టమవుతుందన్నారు. బీసీ ప్రధానమంత్రినని చెప్పుకునే నరేంద్రమోడీ తనపాలనలో బీసీలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. రానున్న ఎన్నికల్లో చైతన్యవంతులైన బీసీలు బిజెపికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. గతంలో జరిగిన ఎన్నికల సందర్భంగా చేసిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా మోడీ ప్రభుత్వం అమలు చేయక ప్రజలను వంచించిందని విమర్శించారు. దేశసంపదనుకార్పొరేట్లకుఅప్పజెప్పిందని బడా పారిశ్రామికవేత్తలకులక్షలాదికోట్లరూపాయలు మాఫీలు చేసిందని, బడుగు బలహీన వర్గాల పేదల సంక్షేమాన్ని విస్మరించిందని, మతోన్మాదాన్ని రెచ్చగొట్టి దేశ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నదన్నారు.ప్రజా కంటక పాలకులను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని,వామపక్ష లౌకిక ప్రజాస్వామ్య శక్తులకు విజయాన్ని చేకూర్చేందుకు అన్ని వర్గాల ప్రజలు కషి చేయాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.



నాలాల్లో డీసిల్టింగ్ ప్రక్రియ చేపట్టాలి

బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

నాలాల్లో డీ సిల్టింగ్ ప్రక్రియ చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానా జీ వాకడే అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా సోమవారం నగర పరిధిలోని పద్మాక్షి కాలనీ రోడ్, శ్యాయంపేట, బొందివాగు నాలా రైల్వే ట్రాక్ అవతలి వైపు గల ప్రాంతం మేదరివాడ, రైల్వే ట్రాక్ వెంట్స్ ప్రాంతం, కీర్తిబార్ ఏరియా శాకరాసికుంట జన్మభూమి జంక్షన్, మైసయ్య నగర్,శివనగర్ స్మశానవాటిక ప్రాంతాల్లో కమీషనర్ పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా పద్మాక్షి కాలనీ శాయంపేట వద్ద కాంట్రాక్టర్ నిలిపివేసిన స్మార్ట్ సిటీ రోడ్డు పనులను పరిశీలించిన కమిషనర్ వెంటనే ఆ పనులను కొనసాగించేలా చూడాలని ఎస్ఈని ఆదేశించారు. అనంతరం వరంగల్ నగర పరిధి బొందివాగు నాలాను పరిశీలించి వరద ప్రభావం వల్ల ఎదురయ్యే సమస్యలను అధికారులను అడిగి తెలుసుకొని డీ సిల్టింగ్ ప్రక్రియ ప్రారంభించారు. నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలని, కీర్తి బార్ నుంచి గవిచర్ల క్రాస్ రోడ్డు వరకు సుమారు 3 కిలో మీటర్ల మేర నిర్మిస్తున్న స్మార్ట్ రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. జన్మ భూమి జంక్షన్ సమీపంలోని డ్రైనేజీని పరిశీలించి పేరుకుపోయిన చెత్తను తొలగించాలని సీఎంహెచ్ఓను ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభం అయ్యే నాటికి నాలాల్లో డీ సిల్టింగ్ ప్రక్రియ పూర్తి చేసి వరద ప్రభావానికిలోను కాకుండా నీరు సాఫీగా వెళ్లి పోయేలా చూడాలని అధికా రులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈ శ్రీనివాస్, డిఈ లు రవి కిరణ్, రంగారావు, శానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య, ఏఈలు సతీష్, హబీ బ్, మొజామిల్, శానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.3.37లక్షలు పట్టివేత

నవతెలంగాణ-వరంగల్

పోచంమైదాన్ లో వరంగల్ మట్టెవాడ పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా దేశాయంపేట రోడ్-2 మర్రి వెంకటయ్య కాలనీకి చెందిన పూనాటి రాజేష్ కారులో రూ.3.37లక్షలు తరలిస్తూ అనుమానస్పందంగా కనపించాడు. వెంటనే అతని వద్ద ఉన్న డబ్బులను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్టు పోలీసులు తెలిపారు. ఆ డబ్బులను ఎఫ్ ఎస్ టి 1 టీమ్ కు తదుపరి చర్య నిమిత్తం అప్పజెప్పమని పోలీసులు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు గ్రామంలో సోమవారం మూలం యాకయ్య మృతి చెందగా అతనికుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాని యాకూబ్ ఎమ్మార్పీఎస్ మాసాని గోపాల్ లు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా పార్ధీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సాంబయ్య, మాసాని బిక్షపతి, మాసాని శ్రీనివాస్, ఒసిపాక ప్రభాకర్, చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణం కోసం కీ.శే కోదాటి-ప్రమీల చొక్కారావు కుమారుడు రాజేశ్వర రావు స్రవంతి-దంపతులు తమవంతు సాయంగా రూ.30,116లు నగదు విరాళంగా ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు యాదవ్ స్థానికులు ప్రముఖులు పాల్గొన్నారు.

మాధన్నపేట చెరువు ఆయకట్టుకు నీరందేలా చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-నర్సంపేట

మాధన్నపేట పెద్ద చెరువు ఆయకట్టుకు నీరందేలా తక్షణమే తగు చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు, ఆయకట్టు రైతులు కోరారు. సోమవారం కాంగ్రెస్ నాయకులు, ఆయకట్టు రైతులు కలిసి జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్యకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తక్కెళ్లపెల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ మాధన్నపేట పెద్ద చెరువు కింద రబీ సీజన్‌లో 800 ఎకరాల ఆయకట్టును నిర్ణయించగా రైతులు వరి పంట సాగు చేశారన్నారు. ఎండల తీవ్రతతో ఇటీవల చెరువులో 4 అడుగుల నీటి మట్టానికి చేరుకొందని ఈ నీటితో ఆయకట్టుకు నీరందే పరిస్థితి లేదన్నారు. మరో 20 నుంచి 25 పాటు పంట పొలాలకు సాగు నీరు అవసరం ఉందన్నారు. నీరందక పంటలు



ఎండిపోయే పరిస్థితికి చేరుకోక ముందే చెరువు మధ్యలో నుంచి మోటర్‌లతో పంట కాల్వలోకి నీటిని ఎత్తిపోసి పంటలను కాపాడాలన్నారు. ఇందుకోసం నీటి పారుదల శాఖ ఇంజనీరు అధికారులకు తగు ఆదేశాలు జారీ తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, ఆయకట్టు రైతులు వేముల సాంబయ్య, చింతల సాంబరెడ్డి, గంధం నరేందర్, జీ.కిషన్ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-కాశిబుగ్గ

లక్ష్మీ గణపతి సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో సోమవారం కాశిబుగ్గలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరపతి సంఘం అధ్యక్షుడు వంగరి రాంప్రసాద్ మాట్లాడుతూ వేసవికాలంలో బాటసారుల దాహార్తి తీర్చేందుకు లక్ష్మి గణపతి సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో దొమ్మిదేండ్లుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి కాశిబుగ్గ చుట్టూ పక్కల ప్రాంత ప్రజలకు చల్లటి నీరు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ చలివేంద్రానికి రెండేండ్లుగా తమ సొంత ఖర్చులతో మినరల్ వాటర్ అందిస్తున్న ఎన్నారైలు రామనాథం రఘు కిషోర్-ప్రవీణ దంపతులకు సంఘం తరఫున కతజ్ఞతలు తెలిపారు. పరపతి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత వంగరి ప్రవీణ్ జ్ఞాపకార్థం అతని సతీమణి కళ్యాణి మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పరపతి సంఘం



ప్రతినిధులు వేముల నాగరాజు,, దాసి శివకష్ణ, దుస్సా కష్ణ, మామిడాల సతీష్, పసునూరి శ్రీకాంత్, మండల చంద్రశేఖర్, క్యాతం శ్రీనివాస్, వంగరి రవి, జగన్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అరకోటి దాటిన కొమ్మాల ఆదాయం



హుండీ లెక్కింపులో రూ.54లక్షల24వేలు

ఈవో, ప్రధాన అర్చకులకు సన్మానం

నవతెలంగాణ-గీసుకొండ

మండలంలోని కొమ్మాల నరసింహ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు సోమవారం ఈవో ఆధ్వర్యంలో నిర్వహించారు. కొమ్మాల ఆదాయం గతేడాదికంటే ఈ ఏడాది ఆరు లక్షలపైగా పెరిగింది. దీంతో దేవాలయ ప్రధాన అర్చకులు కాండూరి రామాచార్యులు, ఈవో శేషగిరి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈవో, ఆలయ ప్రధాన అర్చకులు, గుడి చైర్మన్ మాట్లాడుతూ కేశఖండన ద్వారా 1,52,200 రూపాయలు, అష్టోత్తరం ద్వారా 74300రూపాయలు, ప్రత్యేక దర్శనం 8,90,750 రూపాయలు,శీఘ్ర దర్శనం 4,22,400 హుండీ ద్వారా 26,35,096 వేల రూపాయలు,వేలాల ద్వారా 7,50,116 వేల రూపాయలు,లడ్డు ప్రసాదం ద్వారా 5,60,000 వేల రూపాయలు మొత్తం



54,24,862 రూపాయల ఆదాయం దేవాలయానికి సమకూరిందని తెలిపారు.

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి రూ.30లక్షలతో రోడ్ల నిర్మాణం, రూ.60లక్షలతో సందర్శకుల సౌకర్యార్థం మరుగుదొడ్లు, స్నానవాటికలు నిర్మించి అన్ని విధాలా సహకరించారని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈవో, ప్రధాన అర్చకులకు సన్మానం

జాతరలో సందర్శకులకు అన్ని విధాలా మౌలిక వసతులు కల్పించి అనునిత్యం సందర్శకులకు అందుబాటులో ఉంటూ జాతర విజయవంతంగా చేసిన ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి రామాచారి, ఈవో శేషగిరి ఇరువురిని పరకాల కాంగ్రెస్ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, సాయిలి ప్రభాకర్ శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోపాల్, కమిటీ డైరెక్టర్లు కందికొండ రాజు, డి రాజు, నాయక్, వీరేందర్, మండల నరేష్, యార రాజిరెడ్డి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం | ఏప్రిల్ 16, 2024 | www.navatelangana.com

సమస్యలు పరిష్కారించాలి

ప్రైవేట్ పాఠశాలల వ్యాన్ డ్రైవర్ల అసోసియేషన్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తమకున్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ పాఠశాలల వ్యాన్ డ్రైవర్లు కోరారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రైవేట్ పాఠశాల, కళాశాల డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ఉడుత సాంబయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కాసారబోయిన శ్రీనివాస్ మాట్లాడు తూ... డ్రైవర్స్ సరైన వేతనాలు, ఈఎస్ఐ, ఈపీఎఫ్, పిల్లలకు ఉచిత విద్య అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రయివేట్ పాఠశాల, కళాశాల వ్యాన్ డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు ప్రదీప్, శ్రీనివాస్ మహేష్, షఫీ, మొగిలి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





ఎంఈఓ సురేందర్ బదిలీ..

ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-గణపురం

11ఏండ్లుగా మండల విద్యాధికారిగా విధులు నిర్వర్తించి ఇటీవల బదిలీపై వెళ్లిన కొండాపూర్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి చిలువేరు సురేందర్‌కు సోమవారం మండల మానవ వన రుల అభివృద్ధి కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. పీఆర్టీ యూ మండల అధ్యక్షుడు బిల్ల రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎంవీ చారి అధ్యక్షతన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఎంఈఓ కొడపాక రఘుపతి, డీసీఈబీ సెక్రెటరీ చంద్రశేఖర్, ఏసీజీ మండల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో చిలువేరు సురేందర్‌తోపాటు ఉపాధ్యాయులు శ్రీని వాస్‌రావు ఏవీ రావు, నూతనంగా బదిలీపై వచ్చిన కొండాపూర్ ప్రధాన ఉపాధ్యాయులు ఎంవీ చారి, ఉపాధ్యాయులు కే సుధాకర్‌ను సత్కరించి మెమొంటోలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో గణపురం చెల్పూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఊరుగొండ ఉప్పలయ్య, అశోక్, పిఆర్టియు మండల అధ్యక్షుడు బిల్ల రఘునాథరెడ్డి, డీటీఎఫ్ మండల అధ్యక్షుడు వీరయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మార్క సదయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ ధాన్యం మే 30 లోపు అందజేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు

నవతెలంగాణ - ములుగు

2023- 2024 ఖరీఫ్ సిఎంఆర్ ధాన్యం మే 30 తారీకు లోపు అందజేయాలి అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జిల్లా లోని రైస్ మిల్లర్ యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2023 -2024 ఖరీఫ్ సీజన్ సీఎంఆర్ ధాన్యం అందజే యాలని, ధాన్యం విషయం లో రైస్ మిల్లర్ల యజమానులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రబీ ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోవాలని, కారణాలు చూపించి కోతలు విధిస్తే రైస్ మిల్లర్ల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ధాన్యం దిగుమతి చేసేకునే సమయం లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ధాన్యం వస్తె వెంటనే ఉన్నత అధికారుల దష్టికి తీసుకురావాలని , నాణ్యత ఉన్న ధాన్యం ఎలాంటి ఆటంకాలు లేకుండా దిగుమతి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, సివిల్ సప్లై అధికారి రాంపతి, జిల్లాలోని వివిధ రైస్ మిల్లర్ల యజమానులు పాల్గొన్నారు.



దళితులపై దాడులు అరికట్టాలి

డీహెచ్‌పీఎస్ రాష్ట ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కేంద్రంలో బీజేపీ అధికారంలోకొచ్చిన తర్వాత దళితులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని, వాటిని అరికట్టాలని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో పీక రవికాంత్ అధ్యక్షతన నిర్వహించిన భూపాలపల్లి జిల్లా కౌన్సిల్ సమావేశంలో అనిల్ కుమార్ మాట్లాడారు. సామాజిక న్యాయాన్ని సమాధి చేసే దిశగా బీజేపీ పాలన సాగుతున్నదని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుకు అప్పజెప్పేందుకు యత్నిస్తుందన్నారు. నూతన విద్యా విధానం పేరుతో ఉన్నత విద్యకు అట్టడుగు పేదలను దళితులను దూరం చేసే కుట్రకు ఒడిగట్టిందన్నారు. బీజేపీ ఈ పదేండ్ల కాలంలో దళితులపై దాడులు,దౌర్జన్యాలు పెరిగిపోయాయని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు మహిళలకు రక్షణ లేకుండాపోయిందన్నారు. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో ఇచ్చిన లెక్కల ప్రకారం 2018 నుంచి దళితులపై అత్యాచారాలలో బీజేపీ పాలిత రాష్ట్రాలు ముందు పీఠంలో ఉన్నాయని అన్నారు. 2014 -15 నుండి 2019-20 మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో దళితులకు 7.51 లక్షల కోట్ల రూపాయలు రావాల్సి ఉండగా, కేవలం 20.8శాతం మాత్రమే కేటాయించింద న్నారు. 2017-18లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని రద్దు చేసిందన్నారు. 2019-20 నుంచి 2023-24 సంక్షేమ పథకాలలో కేవలం 10.6శాతం మాత్రమే దళితులకు కేటాయించిందన్నారు. ఇందులో 3.3శాతం మాత్రమే ఖర్చు చేసిందన్నారు. దేశం సగటు 73శాతం ఉండగా దళితుల్లో 66శాతం ఉన్నట్లుగా పేర్కొన్నారు. నూటికి 60 శాతం మంది దళితులకు గుంట భూమి లేదని, దళితుల్లో 2022 నాటికి నిరుద్యోగ రేటు 8.4నమోదయిందన్నారు. బీజేపీ మతం ప్రాతిపాదికగా దేశాన్ని ఏలాలనుకుంటోందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, రాసపల్లి భద్రయ్య, నేరెళ్ల జోసఫ్, పీక రవికాంత్, మరాటి కాంతారావు,పొన్నగంటి లావణ్య, దొంతుల రవీందర్, సకినాల మౌనిక, గాజుల మహేష్, గోనెల తిరుపతి, లావణ్య శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.





గుత్తికోయలకు సౌకర్యాలు కల్పించాలి

తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక

నవతెలంగాణ-గోవిందరావుపేట

గుత్తి కోయలకు ప్రభుత్వం మౌలిక సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర కన్వీనర్ రేపల్లె సూరన్న అన్నారు. సోమవారం మండలంలోని జనగలంచ ప్రాంతంలో నివసిస్తున్న గుత్తి కుటుంబాలను రేపల్లె సూరన్న, ములుగు జిల్లా కన్వీనర్ ముంజల బిక్షపతితో కలిసి సందర్శించారు. ఈ సంద ర్భంగా గుత్తి కోయ చిన్నపిల్లలకు ఫ్రూట్స్ కూల్ డ్రింక్స్ పంపిణీ చేయడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ గుత్తి కోయ కుటుంబాలకు కరెంటు , నీరు, వైద్య సదుపాయం కల్పించాలని అన్నారు. త్వరలోనే జలగలంచ గుత్తి కోయగూడలలో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని అన్నారు. రేపల్లె రంగనాథ్, రేపల్లె వేదాంత సూరి, దుర్గ భవాని, సబితా రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ములుగు జిల్లా బార్ అసోసియేషన్

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ హైకోర్టు లో పోర్ట్ పోలియో జడ్జీ పుల్ల కార్తీక్ ని ములుగు బార్ అసోసియేషన్ సభ్యులు సోమవారం కలిసి నూతన కోర్టు భావన నిర్మాణం కోర్టు సమస్యలు పరిష్కారం గురించి చర్చించి తొందరగా సమస్యలు పరిష్కారించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం వినయ్ కుమార్ ఉప అధ్యక్షులు శ్యామ్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కాన్నోజు సునీల్ కుమార్, ,సీనియర్ న్యాయవాదులు వి నర్సిరెడ్డి ,బొల్లి సారంగపాణి, రంగోజు భిక్షపతి, రాచర్ల రాజ్ కుమార్ ,ఎం.విజయ్ కుమార్ .రంగోజు సూర్యం పాల్గొన్నారు.



మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఓబీసీ ఇన్‌ఛార్జిగా రవి యాదవ్

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి గా జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్‌ని నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వంగ రవి యాదవ్ మాట్లాడుతూ నన్ను నమ్మి మహబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఓబీసీ ఇంచార్జిగా నియమించడంలో కృషి చేసిన రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క కి, తుమ్మల నాగేశ్వర్ రావుకి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్‌కి, ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్‌కు కృతజ్ఞలు తెలిపారు.

